Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 122 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 08-05-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# పాక్ పై బదలా

- 42 మృతదేహాల గుర్తింపు పహల్గాంకు ప్రతీకారం తీర్చుకున్న భారత్ పాక్‌లోని నాలుగు, పివోకెలోని ఐదు ఉగ్రస్థావరాలు ధ్వసం
- సరిహద్దుకు 100 కిలోమీటర్ల దూరంలోని బహవల్‌పూర్ జైషే స్థావరం నేలమట్టం
- జైషే మహ్మద్ చీఫ్ మౌలానా మసూద్ అజార్ కుటుంబానికి చెందిన 10మంది మృతి
- అత్యంత ఖచ్చితత్వంతో లక్షాలను ఛేదించే స్కాల్ప్ క్రుజ్ మిస్సైల్, హామ్మర్ గైడెడ్ బాంబులు
- ఆత్మాహుతి డ్రోన్లతో విరుచుకుపడిన భారత బలగాలు



న్యూఢిల్లీ : పహల్గాం దాడులకు భారత్ ప్రతీకారం చేసింది. పాకిస్తాన్ లోనూ పాక్ ఆక్రమిత కశ్మీర్ లోనూ తొమ్మిది టెర్రరిస్ట్ శిబిరాలపై 24 క్షిపణులను ప్రయోగించి నేలమట్టంచేసింది. 100 మందికి పైగా టెర్రరిస్ట్ లను మట్టుపెట్టింది. కేవలం 25 నిముషాలలో అల్లకల్లోలం సృష్టించి పాక్ ప్రభుత్వాన్ని గడగడలాడించింది. మే7న తెల్లవారుజామున 1.05 నిముషాలనుంచి 1.30 నిముషాలవరకూ భారతసైన్యం, వైమానికదళం సంయుక్తంగా ఆపరేషన్ సింధూర్ అన్న పేరుతో దాడుల పరంపర సాగించాయి. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రి, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ బుధవారం మీడియా సమావేశంలో ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. ఏప్రిల్ 22న పహల్గాం లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా వ్యూహాత్మకంగా, దీటుగా, శత్రుదేశం దిమ్మతిరిగే విధంగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు వారు వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్ భారతదేశపు వ్యూహంలో మార్పును

మిగతా 2లో

## దేశభద్రతకే తొలి ప్రాధాన్యం



హైదరాబాద్: పహెల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో రాజకీయాలకు తావు లేదని, మన దేశ భద్రతే ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. అత్యవసర సర్వీస్ లు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ఈ సమావేశంలో సీఎం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఉద్యోగులు, మంత్రులందరూ అందుబాటులో ఉండాలని సీఎం సూచించారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని ఇలాంటి వాటిని ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలన్నారు. ఫేక్ న్యూస్ ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్స్ అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర

మిగతా 2లో

## మా లక్ష్యం ఉగ్రవాదులే..

లంకా దహనం చేశాం..

సైనికులకు రక్షణ మంత్రి

రాజ్‌నాథ్ సింగ్ సెల్యూట్



న్యూఢిల్లీ: భారత్ మాతా కీ జై అంటూ ఆ పరేషన్ సిందూర్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. బుధవారం తెల్లవారు జామున భారతీయ సేనలు, పాకిస్థాన్ భూ భాగంలోని ఉగ్రవాదుల శిబిరాలను దెబ్బ తీసిన ఘటన తరువాత రాజ్‌నాథ్ మీడియా తో మాట్లాడారు. దాడి ఎందుకు ? ఏ విధం గా జరిగిందనేది అందరికీ తెలిసిందే. పహ ల్గాం ఉగ్రదాడికి నిరసనగా మన సేనలు కేవ లం ఉగ్రవాదుల స్థావరాలనే ఎంచుకుని నిర్ణీ త దాడులకు దిగాయని రాజ్‌నాథ్ వివరించా రు. ఇది కేవలం ఉగ్రవాదులను ఎంచుకుని సాగించిన విలువైన దాడి అని, మరణించింది ఉగ్రవాదులు అయినందున ఈ ఆపరేషన్ పూర్తిగా విజయవంతం అయిందని ఆయన వ్యాఖ్యానించారు. భారత్‌ది ఉద్రిక్తతలను పెంచే దాడి కాదన్నారు. సరైన విధంగా ఉగ్రవాదుల స్థావరాలను గుర్తించి తరువాత వాటిని లక్షంగా చేసుకుని తమ సేనలు దాడికి దిగాయని వివరించారు.

## వడ్ల కొనుగోలులో సర్కార్ విఫలం:హరీశ్‌రావు



రాష్ట్రంలో వడ్ల కొనుగోలు విషయంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం, ఇర్కోడ్ లోని ఐకెపి సెంటర్‌లో వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని బుధవారం ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ వడ్ల కొనుగోలులో పూర్తిగా విఫలం అయిందని మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతు పరిస్థితి ఉందన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కొనే దిక్కులేక రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి అప్పులు పుట్టడం లేదనదడం సిగ్గు చేటన్నారు. రేవంత్ రెడ్డి ఎక్కే విమానం దిగి విమానం తప్ప ఇప్పటికే 43 సార్లు డిల్లీ వెళ్ళి ఏం సాధించారని ప్రశ్నించారు. పాలన చేత కాకపోతే దిగిపోవాలని హితవు పలికారు. హైదరాబాద్‌లో కూర్చొని రోజూ అందాల పోటీలపై రేవంత్ రెడ్డి రివ్యూలు చేస్తున్నారని మండిపడడ్డారు. అప్పులు తెచ్చి పంట పండిస్తే కొనే దిక్కులేరని, గన్నీ బ్యాగులు ఇచ్చే పరిస్థితిలో కూడా ప్రభుత్వం లేదని ఎద్దేవా చేశారు. కెసిఆర్ ఉన్నపుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదని అన్నారు.

## ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి 'సుప్రీం'లో చుక్కెదురు



ఓబుళాపురం మైనింగ్ కేసులో ఐఎఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతంలో శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. కానీ హైకోర్టు తీర్పును పక్కన పెట్టిన సుప్రీంకోర్టు ఈ కేసులో తీర్పుతో సంబంధం లేకుండా శ్రీలక్ష్మి పాత్రపై విచారణ చేయాలని ఆదేశించింది. ప్రతివాదుల వాదనలను పరిగణలోకి తీసుకోకుండా హైకోర్టు తీర్పు ఇచ్చిందని సిబిఐ వాదనలు విని పించింది. సిబిఐ వాదనతో సుప్రీం కోర్టు ఏకీభవించింది. మళ్లీ శ్రీలక్ష్మి కేసును తాజాగా విచారించాలని తెలంగాణ హైకోర్టుకు ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లోగా విచారణను ముగించాలని హైకోర్టును సుప్రీం ఆదేశించింది. వైఎస్సార్ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనంత పురం జిల్లా ఓబుళాపురం మైనింగ్స్‌లో అక్రమాలు జరిగాయంటూ సిబిఐ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితురాలిగా ఐఎఎస్ అధికారిణిని శ్రీలక్ష్మి

మిగతా 2లో

## ఆర్‌టిసి బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం



2లో

## మోగిన సైరన్



హైదరాబాద్ : రాష్ట్ర రాజధానిలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో నిర్వహించిన మాక్ డ్రిల్ విజయవంతం అయ్యింది. ప్రస్తుతం పాకిస్తాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ అభ్యాస్' పేరుతో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైంది. మాక్ డ్రిల్ ప్రారంభంలో నగరంలోని ముఖ్య కూడళ్లలో, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. ప్రజల్లో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందిం చాలో అవగాహన కల్పించేందుకు ఈ చర్యలు చేపట్టారు అధికారులు. ప్రజలతో పాటు సహాయక సిబ్బంది కూడా ఈ డ్రిల్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని నానల్‌నగర్, కంచన్‌బాగ్,

మిగతా 2లో

## సరిహద్దులో టెన్షన్.. ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు రద్దు



పహల్గామ్ టెర్రర్ ఎటాక్ కు ప్రతీకారంగా భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్(పిఓకె)లో తొమ్మిది ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది. తాము కూడా సరైన సమయం చూసి భారత్ పై దాడి చేస్తామని పాక్ ప్రకటించింది. దీంతో భారత్, పాక్ సరిహద్దులో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విదేశీ పర్యటనలను రద్దుచేసుకున్నారు. మే 13 నుంచి 17వ తేదీ వరకు క్రొయేషియా, నార్వే, నెదర్లాండ్స్‌లో ప్రధాని మోడీ పర్యటించాల్సి ఉంది. అయితే, 'ఆపరేషన్ సిందూర్' తర్వాత ప్రస్తుతం సరిహద్దులో టెన్షన్ వాతావరణం నెలకొనడంతో మూడు యూరప్ దేశాల పర్యటనలు ప్రధాని రద్దు చేసుకున్నారు.

## జస్టిస్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు నిజమే



న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ నివాసంలో పెద్ద మొత్తంలో కరెన్సీ నోట్లు దగ్ధం ఉదంతంలో సుప్రీంకోర్టు అంతర్గత కమిటీ స్పందించింది. ఆయన ఇంట్లో నోట్ల కట్టలు దొరకడం నిజమే అని ఆయన దోషి అని పేర్కొంది. అభియోగాలు మోపింది. దీనితో వర్మ ఇక రాజీనామా చేయడం లేదా , భారీ స్థాయి అభిశంసనకు గురి కావల్సి ఉంటుంది. లెక్కలలో చూపని ఆదాయం తాలూకు రూపాయల నోట్ల కట్టలు భారీ స్థాయిలో ఈ ఏడాది ఆరంభంలో ఆయన నివాసంలో కాలిన స్థితిలో చెత్తకుండీలలో సోదా అధికారులకు దొరికాయి. అవినీతి అక్రమాల వ్యవహారం నిగ్గుతేల్చేందుకు ఏర్పాటు అయిన అంతర్గత హౌస్ కమిటీ ఇప్పుడు ఆయనను దోషిగా

మిగతా 2లో

# పాక్ పై బద్ లా

సూచిస్తోందని కల్నల్ ఖురేషి అన్నారు.మూడు దశాబ్దాలుగా పాక్ ఆక్రమిత కశ్మీర్, పాకిస్తాన్ ప్రధాన భూభాగంలో ఉగ్రవాదుల రిక్రూట్ మెంట్ కేంద్రాలు, శిక్షణాకేంద్రాలు, లాంచ్ ప్యాడ్ లు ఏర్పాటు చేయడం ద్వారా, టెర్రరిస్ట్ లకు సదుపాయాలు కల్పిస్తూవచ్చింది. ఈ శిబిరాలను నేలమట్టం చేయడం ద్వారా భవిష్యత్ లో దాడులు చేసే అవకాశం లేకుండా చేసే ఉద్దేశం తోనే ఆపరేషన్ సింధూర్ నిర్వహించినట్లు కల్నల్ ఖురేషి తెలిపారు. పహల్గాం దాడి వంటి మరి కొన్ని దాడులు భారత్ పై జరిగే ప్రమాదం ఉందని ఇంటిలిజెన్స్ వర్గాలు సూచించడంతో ఆ దాడులను నిరోధించేందుకు. బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ చేపట్టాం. సీమాంతర ఉగ్రవాదం నుంచి దేశాన్ని రక్షించు కోవడం మనహక్కు. ఆ హక్కునే వినియోగించుకున్నాం.అత్యంత పకడ్బందీగా, బాధ్యతా యుతంగా, టెర్రరిస్ట్ శిబిరాలను, మౌలిక సదుపాయాలను సర్వనాశనం చేశామని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ అన్నారు. ముజఫరాబాద్, కోట్లి, బహవల్పూర్, రావల్ కోట్, చక్స్వారీ, భీంబర్, నీలం వ్యాలీ, జీలం, చక్వాల్ లోని టెర్రరిస్ట్ స్థావరాలపై క్షిపణిదాడులు జరిగాయి. ఇవన్నీ ఉగ్రవాద శిబిరాల స్థావరాలని నిఘాసం సంస్థలు చాలా కాలంగా అనుమానిస్తున్నాయి.

లష్కర్ ఏ తోయిబా, జైషే మొహమ్మద్ వంటి సంస్థలు ఇక్కడ తిష్టవేశాయని నమ్ముతున్నారు. ఈ రెండు సంస్థలు దశాబ్దాలుగా మనదేశంలో పలు దాడులకు పాల్పడ్డాయి. తొమ్మిది ప్రదేశాలలో ఐదు పాక్ ఆక్రమిత కశ్మీర్ లో ఉంటే, మరో నాలుగు పాక్ ప్రధాన భూభాగంలో ఉన్నాయి. ముఖ్యంగా బహవల్పూర్ జైషే మొహమ్మద్ కు పెట్టని కోట. ముజఫరాబాద్ , భీంబర్ పాక్ ఉగ్రవాదులు కశ్మీర్ లో చొరబడడానికి, ట్రాన్స్ పోర్ట్ , ఇతర సౌకర్యాలు కల్పించే లాజిస్టిక్ పాయింట్లుగా భారత భద్రతా సంస్థలు గుర్తించాయి.భారత సైన్యం వైమానిక దళం సాగించిన ఆపరేషన్ సక్సెస్ అయిందని. క్షిపణులదాడితో నిర్దిష్ట లక్ష్యాలు సాధించాయని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. యుఏవి నిఘా కమాండ్ సెంటర్లు, శిక్షణా శిబిరాలు, ఆయుధ డంప్ లు, ఇతర సౌకర్యాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. పాకిస్తాన్ సైనిక స్థావరాల జోలికి వెళ్లకుండా ఈ విస్తృత ఆపరేషన్ నిర్వహించినట్లు ప్రకటించింది. క్షిపణుల దాడిలో 70 మంది టెర్రరిస్ట్ లు చనిపోగా, 60 మందికి పైగా గాయపడ్డారు. భూమి మీదనుంచి, ఆకాశం నుంచి క్షిపణులు లక్ష్యాలను ఛేదించుకుంటూ సాగాయి. నిఘా డ్రోన్ ల ద్వారా రియల్ టైమ్ పర్యవేక్షణ కారణంగా పౌరులకు ప్రాణనష్టం కల్గించకుండా దాడులు నిర్వహించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. లేజర్ %-% నిర్దేశిత క్షిపణులు, ఉపగ్రహ గ్లైడెడ్ గ్లైడ్ బాంబులు వంటి మందుగుండు సామగ్రిని అత్యంత కచ్చితంగా ప్రయోగించి జనావాసాలపై దాడులు జరగకుండా ఆపరేషన్ నిర్వహించారు.

# దేశభద్రతకే తొలి ప్రాధాన్యం

అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని శాంతి భద్రతల కు భంగం కలుగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ లోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూం కి అనుసంధానం చేయాలన్నారు. హైదరాబాద్ లోని అన్ని విదేశీ రాయభార కార్యాలయాలు, ఐటీ సంస్థల వద్ద భద్రత పెంచాలని సూచించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద దృష్టి సారించాలన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే పీస్ కమిటీ లతో మాట్లాడాలని హిస్టరీ షీటర్ లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

దేశ సైన్యంతో మనమంతా ఉన్నామనే సందేశం ఇచ్చేలా భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఇతర నేతలు హాజరుకానున్నారు. ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడుభారత భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారతీయుడు గర్వపడుతున్నాడని రేవంత్ రెడ్డి అన్నారు. భద్రతా బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారతీయుడు గర్వ పడుతున్నాడని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు ఆర్మీకి అండగా ఉండాలని పిలుపునిచ్చాడు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా తను బాధ్యతలు తాను నిర్వర్తిస్తున్నానని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ పార్టీలను పక్కకు పెట్టి ఒక్కటిగా ఉండాల్సిన సమయం ఇది అని అన్నారు. భారత రక్షణ రంగంలో హైదరాబాద్ పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో శత్రు దేశం దాడి చేస్తుందన్న సంకేతాల మేరకు రాష్ట్రంలో అన్ని విభాగాలను అప్రమత్తం చేశామని రేవంత్ రెడ్డి అన్నారు.

ఆపరేషన్ సిందూర్, హైదరాబాద్‌లో మాక్ డ్రిల్ నిర్వహించిన నేపథ్యంలో పరిస్థితులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో కలిసి మరోసారి సమీక్షించారు.

అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేయడానికి హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన మాక్ డ్రిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం (8వ తేదీ) సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు నిర్వహించే ర్యాలీ, అందుకు తీసుకోవలసిన చర్యలపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం అధికారులతో చర్చించారు. ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని భారత సైనిక బలగాలకు సంఘీభావంగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. "తీవ్రవాద వ్యతిరేక పోరాటాలకు సంఘీభావ ప్రకటన" గా ఈ ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు.

ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపైన ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు సీఎం.వైద్యం, పౌరసరఫరాలు, విద్యుత్ వంటి అత్యవసర సేవల విభాగాలన్నీ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. రక్షణ రంగంలో వ్యూహాత్మకమైన హైదరాబాద్‌లో అవసరమైన అన్ని చోట్ల గట్టి భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు.ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ కార్యాలయాలు, రక్షణ రంగానికి చెందిన సంస్థలు, రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని తెలిపారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన సందర్భంగా పీస్ కమిటీలతో సమావేశం కావాలని చెప్పారు. పాత నేరస్తులు, ఇతర నేర చరిత్ర కలిగిన వారిపట్ల పోలీసులు అప్రమత్తంగా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

తెలంగాణకు వచ్చిన విదేశీ పర్యాటకులకు తగిన రక్షణ కల్పించాలని%ఔ% కేంద్ర నిఘా బృందాలతో రాష్ట్ర నిఘా బృందాలు సమన్వయం చేసుకుని పనిచేయాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ కేంద్రంగా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకుని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేయడంతో పాటు నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు.పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి వచ్చి నగరంలో అనధికారికంగా నివసిస్తున్న వారి ని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పహల్గా మ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత సై న్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విషయంలో రాజకీయాలకు తావు లేదని ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎ లాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయా విభాగాలకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలిచ్చా రు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉ దయం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, ఇతర సంబంధిత వివిధ విభాగాల ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. అత్యవసర సర్వీసులు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తూ ఈ సమావేశంలో సిఎం నిర్ణయం తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సిఎం రేవంత్ సూచించారు. ఇలాంటి సమయంలో అందరం త్రివిధ దళాలకు అం డగా ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా తన బాధ్యతలు తాను నిర్వర్తిస్తున్నానని ఆయన చెప్పారు. భారత రక్షణ రంగం లో హైదరాబాద్ అత్యంత కీలక ప్రాంతమని, అన్ని విభాగాలను ప్రభుత్వం అప్రమత్తం చేసిందని ఆయన వివరించారు.ఉద్యోగులు, మంత్రులందరూ అందుబాటులో ఉండాలని సిఎం ఆదేశించారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయనహెచ్చరించారు. అత్యవసర మెడిసిన్, ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని, బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్‌లు అందుబాటుపై ఎప్పటికప్పుడు సమాచారం ఉంచుకోవాలన్నారు. రెడ్ క్రాస్‌తో సమన్వయం చేసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలన్నారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని ఇలాంటి వాటిని ప్రచారం చేసే వారిపై ఉక్కుపాదం మోపాలని, ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

అన్ని జిల్లా కేంద్రాలతో పాటు సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు భద్రతను పెంచాలని శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహారించాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. హైదరాబాద్‌లోని మూడు కమిషనరేట్ల పరిధిలో సిసి కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేయాలన్నారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐటీ సంస్థల వద్ద భద్రత పెంచాలని ఆయన సూచించారు. నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ సెక్యూరిటీ మీద దృష్టి సారించాలని ఆయన సూచించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని హిస్టరీ షీటర్‌లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ డిపార్ట్ మెంట్ అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.దేశ సైన్యంతో మనమంతా ఉన్నామన్న సందేశం ఇచ్చేలా భారత సైన్యానికి సంఘీభావంగా నేడు సాయంత్రం 6 గంటలకు సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించాలని సిఎం రేవంత్ నిర్ణయించారు. ఈ ర్యాలీలో సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఇతర నేతలు హాజరుకానున్నారు. తీవ్రవాద వ్యతిరేక పోరాటాలకు సంఘీభావ ప్రకటనగా ఈ ర్యాలీ కొనసాగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

ఈ సమీక్షకు హాజరయ్యే ముందు సిఎం రేవంత్ కమాండ్ కంట్రోల్ సెంటర్ బయట విలేకరులతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ పట్ల ప్రతి భారతీయుడు గర్వ పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు ఆర్మీకి అండగా ఉండాలని సిఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ పార్టీలను పక్కకు పెట్టి ఒక్కటిగా కావాలని ఆయన పిలుపునిచ్చారు. భారత రక్షణ రంగంలో హైదరాబాద్ పాత్ర అత్యంత కీలకమని ఆయన తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో శత్రు దేశం దాడి చేస్తుందన్న సంకేతాల మేరకు రాష్ట్రంలో అన్ని విభాగాలను అప్రమత్తం చేశామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# హైదరాబాద్ లో కట్టుదిట్టమైన భద్రత..



హైదరాబాద్ లో కట్టుదిట్టమైన భద్రతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్, మాక్ డ్రిల్ తర్వాత పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష నిర్వహించారు. ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిత్యావసర వస్తువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే, విమానాశ్రయంతోపాటు హైదరాబాద్ పరిధిలోని ఆర్మీ, నేవీ కార్యాలయాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను పెంచాలని అధికారులను సిఎం, డిప్యూటీ సిఎంల ఆదేశించారు. హైదరాబాద్‌లో విదేశీ రాయబార కార్యాలయాల వద్ద కూడా బలగాల మోహరించాలని, కమాండ్ కంట్రోల్ సెంట్రల్ కేంద్రంగా సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# డంపింగ్‌యార్డ్ ఘోర ప్రమాదం

### లిఫ్ట్ తెగి ప్రాణాలు కోల్పోయిన

### ముగ్గురు కార్మికులు మృతులంతా

### ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తులు

జవహర్‌నగర్: చెత్త డంపింగ్‌యార్డ్‌లోని పవర్ ప్లాంట్‌లో ప్రమాదవశాత్తు లిఫ్ట్ తెగి ముగ్గురు వ్యక్తులు మృతి చెందారు.మృతులంతా ఉ త్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికులు.ఈ సంఘటనతో బుధవారం డంపింగ్‌యార్డ్ పరిసర ప్రాం తాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి.జవహర్‌నగర్



ఇన్‌స్పెక్టర్ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సురేష్ సర్కార్ (21), ప్రకాశ్ మండల్ (24), అమిత్రాయ్ (20)లు పవర్‌ప్లాంట్‌లో కార్మికులుగా పని చేస్తూ చెత్త డంపింగ్ యార్డ్‌లోని పవర్‌ప్లాంట్ వద్ద గల షెడ్‌లలో తోటి కార్మికులతో కలిసి నివాసం ఉంటున్నారు.ఎప్పటిలాగానే బుధవారం ఉదయం ప్రాజెక్ట్ ఫేస్ టు చి మ్నీ పొగ గొట్టం వద్ద పనులు జరుగుతుండగా ప్ర మాదవశాత్తు లిఫ్ట్ తెగిపోవడంతో అందులో పని చే స్తున్న ముగ్గురు కార్మికులు పొగ గొట్టం పైనుంచి కిందపడిపోయారు. గాయపడిన కార్మికులను చికి త్స నిమిత్తం యాజమాన్యం ఈసిఐఎల్‌లోని శ్రీకర ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతులు పవర్ ప్లాంట్‌లో కాంట్రాక్టర్ వద్ద కొన్ని నెలలుగా పని చేస్తున్నారు. మృతుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సైదయ్య తెలిపారు. కాగా మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## ఐఎఎస్ అధికారిణి

## శ్రీలక్ష్మికి 'సుప్రీం'లో చుక్కెదురు

అరెస్ట్ అయి కొంత కాలం జైలు జీవితం కూడా అనుభవించారు.అయితే ఈ కేసులో శ్రీలక్ష్మిపై నమోదు అయిన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. 2022లో శ్రీలక్ష్మిని ఈ కేసు నుంచి హైకోర్టు డిశ్చార్జ్ చేసింది. దీంతో ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసుపై బుధవారం సుప్రీం కోర్టులో విచారణ జరగగా తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. మళ్లీ శ్రీలక్ష్మి కేసును విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. అంటే ఈ కేసులో ఒక్క శ్రీలక్ష్మి విషయంలోనే నేరం చేశారా లేదా అన్నది విచారణ జరిపి ఆమె నేర ప్రమేయంపై సాక్ష్యాలు ఉంటే దోషిగా తేల్చి శిక్ష ఖరారు చేస్తారు. గాలి జనార్ధన్ రెడ్డి ఓబులాపురం మైనింగ్ పేరుతో దోపిడీ చేస్తున్నప్పుడు ప్రభుత్వంలో మైనింగ్ శాఖ ఉన్నతాధికారిగా శ్రీలక్ష్మి ఉన్నారు. లీజుల్లో అవకతవకలు దగ్గర నుంచి గాలి జనార్ధన్ రెడ్డి కి అర్హత లేకపోయినా లీజులు కట్టబెట్టడం వరకూ చాలా తప్పులు ఆమె చేతులు మీదుగా జరిగాయని సిబిఐ కేసులు పెట్టింది. గాలి జనార్ధన్ రెడ్డి నుంచి ఆర్థిక ప్రయోజ నాలు కూడా పొందినట్లుగా ఆరోపించారు.

## ఆర్‌టిసి బస్సులో

## ప్రయాణించిన మంత్రి పొన్నం

%మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్‌టిసి బస్సులలో అందుతున్న ఉచిత ప్రయాణంపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బస్సులో స్వయంగా ప్రయాణించి మహిళల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సిద్దిపేట జిల్లా, కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారిపై దుద్దెడ టోల్‌ప్లాజా నుండి సిద్దిపేట కలెక్టరేట్ వరకు బుధవారం ఆయన ఆర్‌టిసి బస్సులో ప్రయాణం చేశారు. కరీంనగర్ డిపోకి చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులో ఎక్కువ మంది మహిళా ప్రయాణికులు ఉండడంతో మహాలక్ష్మి పథకాన్ని మహిళా ప్రయాణికులు చాలా బాగా ఉపయోగించుకుంటున్నారని తెలిపారు. తమకు బస్సులో ఉచిత ప్రయాణం వల్ల చాలా డబ్బులు ఆదా అవుతున్నాయని, రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళాలన్నా ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

అనంతరం ఆయన బస్సులో ప్రయాణిస్తున్న పలువురు విద్యార్థులతో మాట్లాడారు. ఉచిత సేవలను వినియోగించుకొని బాగా చదువుకోవాలని సూచించారు.ఆర్‌టిసికి ప్రతి నెల ప్రభుత్వం రూ.330 కోట్లు చెల్లిస్తోందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్‌టిసి సంస్థను నిర్వీర్యం చేస్తే తాము నిలబెట్టామని గర్వంగా తెలిపారు. కొత్త బస్సులు కొనుగోలు చేశామని, దేశానికి తెలంగాణ ఆర్‌టిసి రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు. బస్సు డ్రైవర్, కండక్టర్‌తో మాట్లాడుతూ.. ఆర్‌టిసి సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తామని మంగళవారం జెఎసి నాయకులతో జరిగిన సమావేశంలో చెప్పామని గుర్తు చేశారు. సమ్మెపై వెనక్కి తగ్గి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసినందుకు ఆర్‌టిసి ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు.

## మోగిన సైరన్

సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, రక్షణశాఖ, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతా ధికారులు డ్రిల్‌ను పర్యవేక్షించారు. ఇక సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగితే ఎలాఉంటుందో ఊహించి ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో 12 మంది సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు పాల్గొని సూచనలు ఇచ్చా రు. దాదాపు అరగంట పాటు కొనసాగిన ఈ మాక్ డ్రిల్ ద్వారా ప్రజలు, అధికార సిబ్బం ది అత్యవసర సమయంలో ఎలా స్పందించాలో, ఎవరి బాధ్యతలు ఏమిటన్న అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగింది. మొత్తం 24 శాఖల అధికారుల కోఆర్డినేషన్ తో ఈ డ్రిల్ చేపట్టగా ఫైరింగ్ జరిగినట్టు శబ్దాలు వినబడటం, టెర్రరిస్టులు కాల్పులు జరపడం, ఒక బిల్డింగ్‌లోకి వెళ్ళి కాల్పులు జరిపితే అక్కడ ఉన్నవా రిని సురక్షితంగా బయటికి తీసుకురావడం వంటి సంఘటనలను ప్రదర్శించారు. శంషాబాద్ లోని బస్టాండ్ వద్ద పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు.

**ప్రజల అప్రమత్తత కోసమే : సిపి సివి ఆనంద్**

హైదరాబాద్‌లో మాక్‌డ్రిల్ పూర్తయిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'పారిశ్రామిక సైరన్‌లు, పెట్రోల్ బంకుల వాహనాల సైర న్లు, పోలీస్ వాహ నాల సైరన్లను ఏకకాలంలో మోగించాం. సైరన్ మోగిన వెంటనే ప్రజలు ఎక్కడివారు అక్కడే సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సూచనలు జారీ చేశాం. నగరంలోని నాలుగు వ్యూహాత్మక ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా భావిం చి, మాక్‌డ్రిల్‌ను నిర్వహించాం' అని వివరించారు.

**54 ఏండ్ల తర్వాత మాక్ డ్రిల్**

దాదాపు 54 ఏండ్ల తర్వాత హైదరాబాద్‌లో మాక్ డ్రిల్ నిర్వహించారు. 1962లో తొలిసారి ఇండో-చైనా యుద్ధ సమయంలో మాక్ డ్రిల్ నిర్వ హించారు.

## జస్టిస్ వర్మ ఇంట్లో నోట్ల కట్టలు నిజమే

తేల్చింది. ప్రధాన న్యాయమూర్తికి ఈ త్రిసభ్య న్యాయమూర్తుల ప్యానల్ ఈ నెల 4న నివేదిక అందించింది.జడ్జికి వ్యతిరేకంగా వచ్చిన అభియోగాలు నిజమేనని తెలిపే సరైన సాక్షాధారాలు తమ విచారణ క్రమంలో దొరికాయని కమిటీ తెలిపింది. ఈ నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పరపిస్తారు. ఆయన అభిశంసనకు కమిటీ సిఫార్సు చేసినట్లు ఈ లోగానే ఆయన రాజీనామాకు దిగనున్నట్లు వెల్లడైంది

## సరైన సమయంలో ఆర్మీ సరైన

## నిర్ణయం:పవన్ కళ్యాణ్



దేశానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఎవరు పోస్టులు పెట్టవద్దని, ముఖ్యంగా సెలబ్రెటీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో ఏది పడితే అది పెట్టవద్దని ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కోరారు. కుక్కలు అరిచినట్టు సోషల్ మీడియాలో ఎవరు అరవొద్దని సూచించారు. ఎవరైనా దేశానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవని సీఎం పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెహల్గం టూరిస్ట్ లను చంపారు..హిందువు కదా అని అడిగి మరి చంపారు%ఔ%చనిపోయిన వాళ్ళ లో ఆంధ్ర కు చెందిన వాళ్ళు ఇద్దరు చనిపోయారని, హిందువు కదా అని తెలుసుకోవడానికి ఖల్మ చదవమని చెప్పారన్నారు. సామాన్య జనాలకు ఇబ్బంది కాకుండా తీవ్రవాదులను చంపారని, కాశ్మీర్ అనేది దేశంలో భాగం అన్నారు.1990 లో కాశ్మీర్ పండిట్ లను చంపారని, అంత్యక్రియలను చేయడానికి వచ్చిన వారిని చంపారని, సరైన సమయంలో ఆర్మీ సరైన నిర్ణయం తీసుకుందన్నారు. లుంబినీ పార్కు, గోకుల్ చాట్ లాంటి ఘటనలు చూశామని, మిలిటరీ యుద్ధం చేస్తుంటే మనం ఏమి చేయాలో అది తెలియాలని, దాని కోసమే మాక్ డ్రిల్ కార్యక్రమం అన్నారు. దేశ ద్రోహులకు సోషల్ మీడియా లో సరైన సమాధానం చెప్పాలని, పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేయాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్మీ పై అనుచిత వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. పార్టీలతో సంబంధం లేకుండా దేశ ప్రజలు అంత ప్రధాని మోదీకి సపోర్ట్ గా ఉండాలని అన్నారు. తాను అందరినీ ఉద్దేశించి మాట్లాడలేదని, కొద్ది మంది కాంగ్రెస్ నేతలను ఉద్దేశించి మాట్లాడానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పాకిస్తాన్ ప్రోత్సాహకంగా మాట్లాడవద్దని కోరారు. హిందీలో ట్వీట్ చేసిన పవన్ కళ్యాణ్ : ధైర్యం లేని చోట ధర్మం కోల్పోతారని, స్వార్థం రాజ్యమేలుతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. భారత సరిహద్దులో ఉగ్రవాదుల ఏరివేతకు సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ పై ఆయన స్పందించారు. "దశాబ్దాల సహనం%ఔ% సహనం. చాలా సేపు నిశ్శబ్దాన్ని భరించిన తర్వాత, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారతదేశం మొత్తాన్ని మళ్ళీ శౌర్య స్ఫూర్తితో నింపిన త్రివిధ సైన్యాల ధైర్య నాయకత్వానికి, వారికి అండగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు. మేము ఎల్లప్పుడూ మీతోనే ఉంటాం. జై హింద్". అంటూ పవన్ కళ్యాణ్ హిందీలో ట్వీట్ చేశారు.

## వట్పల్లి మండలం కేంద్రం లోని తహసీల్దార్, ఎస్ ఐ గారికి పెహల్గావ్ కాశ్మీర్ దాడులను ఖండిస్తూ బీజేపీ పార్టీ అధ్యక్షుడు కే అశోక్ కుమార్ నేతృత్వంలో వినతి పత్రం అందజేయడం జరిగింది





సత్యమేవ -జయతే వట్పల్లి సంగారెడ్డి జిల్లావట్పల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎస్ ఐ గారికి మొన్న జరిగినటువంటి పెహల్గావ్ కాశ్మీర్ దాడులను ఖండిస్తూ భారతదేశంలో ఉన్నటువంటి పాకిస్తాన్ మరియు బంగ్లాదేశీయులను వెంటనే బహిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుని అశోక్ కుమార్ గారి నేతృత్వంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఆధార్ కార్డులు లేని వారు కూడా వట్పల్లి మండల్ లో తిరుగుతున్నారని వాళ్లపైన కూడా ఎంక్వయిరీ చేయించి బహిష్కరించగలరని డిమాండ్ చేశారు .
ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ సురేష్ గౌడ్, బి జె వై ఎం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పట్లోళ్ల అరవింద్ పటేల్, బి జె వై ఎం జిల్లా ట్రెజర్ దత్తు రెడ్డి, మండల జి ఎస్ యాదయ్య, వడ్ల ప్రశాంత్, సోషల్ మీడియా కన్వీనర్ శశిధర్, ఓ బి సి మోర్చా మండల అధ్యక్షులు సంగమేశ్వర్ ,మండల నాయకులు ఆంజనేయులు, అజ్మొద్దీన్, అటల్ జీ వాజ్పేయి, వినయ్, తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా బీరప్ప జాతర మహోత్సవం



సత్యమేవ జయతే కొండాపూర్ మండల కేంద్రం లో బీరప్ప జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారు హాజరై దైవ కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని పాడి పంటలతోటి ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా భగవంతునితో కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభువు , మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి గారు, శ్రీకాంత్ రెడ్డి, మాచేపల్లి ముజీబ్, బి కృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాల్గొన్న పాక్ ఆర్మీ అధికారులు



సత్యమేవజయతేతెలంగాణ
పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలు, శిక్షణ కేంద్రాలను భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'తో చేపట్టిన ఈ సైనిక చర్యలో సుమారు వంద మంది ఉగ్రవాదులు మరణించినట్లు సమాచారం.భారత్ దాడి తర్వాత పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో హతమైన పలువురు ఉగ్రవాదులకు అంత్యక్రియలు నిర్వహించారు. లష్కరే తోయిబా (ఎల్‌ఈటీ) కమాండర్ హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ ఈ ప్రార్థనలకు నేతృత్వం వహించాడు.నిషేధిత జమాత్-ఉద్-దవా (జేయూడీ) సభ్యులతోపాటు పాకిస్థాన్ ఆర్మీ, పోలీస్, పౌర అధికారులు ఈ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ముర్దికేలో పాకిస్థాన్ జెండాలు కప్పిన శవపేటికలను పాక్ ఆర్మీ సిబ్బంది మోశారు.

# భారత్‌తో పెట్టుకుంటే ఇట్టే ఉంటుంది.. నెక్స్ట్ బొమ్మ కనబడాల్సిందే.. ఇవాళ అఖిలపక్షం భేటీ..



భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో మరోసారి తమ శక్తి యుక్తిలను చాటిచెప్పింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్న సైన్యం.. పాకిస్తాన్ కు ముచ్చెమటలు పట్టించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో భారత్ నెక్స్ట్ స్టెప్ ఎంటి? అనేది ఉత్కంఠగా మారింది. అయితే.. బోర్డర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతున్నాయి.. పాకిస్తాన్ కాల్పులను భారత బలగాలు తిప్పికొడుతున్నాయి..%భారత్‌తో పెట్టుకుంటే ఇట్టే ఉంటుంది.. రివేంజ్ పక్కా అంటూ చెప్పి మరి.. పాకిస్తాన్ కు నిద్రలేకుండా చేసింది.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ.. ఆపరేషన్ సింధూర్ పేరుతో మెరుపుదాడులు చేస్తూ విరుచుకుపడింది. మొత్తం 9 ఉగ్రస్థావరాలు లక్ష్యంగా మిసైళ్ల వర్షం కురిపించింది.. 100 మందికిపైగా ఉగ్రవాదులను సమాధి చేసి పాకిస్తాన్ ను షాక్‌కు గురిచేసింది. దీంతో పాకిస్తానీలు వణికిపోతున్నారు. యుద్ధభయంతో ఎప్పుడు ఏం జరుగుతుందో.. భారత్ ఎక్కడ దాడి చేస్తుందోనన్న ఆందోళనతో బిక్కచచ్చిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంట్లోంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు..భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో మరోసారి తమ శక్తి యుక్తిలను చాటిచెప్పింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్న సైన్యం.. పాకిస్తాన్ కు ముచ్చెమటలు పట్టించేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో భారత్ నెక్స్ట్ స్టెప్ ఎంటి? అనేది ఉత్కంఠగా మారింది. అయితే.. బోర్డర్‌లో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతున్నాయి.. పాకిస్తాన్ కాల్పులను భారత బలగాలు తిప్పికొడుతున్నాయి.. ఈ క్రమంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కీలక ప్రకటన చేశారు. భారత్‌కు యుద్ధం చేసే ఆలోచన లేదు..కానీ పాక్ రెచ్చగొడితే తొక్కిపడేస్తాం.. అంటూ అజిత్ దోవల్ వార్నింగ్ ఇచ్చారు. విధ దేశాల జాతీయ భద్రతా సలహాదారుల (%చీూూం%) తో సమావేశమైన ఆయన.. పాకిస్థాన్ కవ్విస్తే ప్రతీకార దాడులు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.
ం 11 గంటలకు అఖిలపక్షం భేటీ జరగనుంది. రక్షణమంత్రి రాజ్‌నాథ్ అధ్యక్షతన అఖిలపక్ష భేటీ కొనసాగనుంది. పార్లమెంట్ కాంప్లెక్స్‌లోని పార్లమెంట్ లైబ్రరీ భవనంలో అఖిలపక్ష సమావేశం జరుగుతుంది. ఆపరేషన్ సిందూర్ వివరాలు.. భారత్ పాక్ సరిహద్దుల వద్ద ఉద్రిక్తతలు, సరిహద్దు భద్రత, సైనిక సన్నద్ధత విషయాలను అఖిలపక్ష నేతలకు కేంద్రం వివరించనుంది.
పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం కశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతోంది. 100 ఇళ్లలో భద్రతా సిబ్బంది సోదాలు నిర్వహిస్తున్నారు. నిన్న ఒక్కరోజే 30కి పైగా ప్రాంతాల్లో సోదాలు జరిపారు. అంతేకాకుండా ఎల్‌వోసీ గ్రామాల ప్రజలను కేంద్రం ఖాళీ చేయిస్తోంది. సామాన్య ప్రజలను టార్గెట్ చేసి.. పాక్ సైన్యం దాడి చేయడంతో అప్రమత్తమైన భారత్.. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తోంది.

# మారని పాకిస్తాన్ వక్ర బుద్ధి.. 15మంది భారత్ పౌరులు మృతి..



మారని పాకిస్తాన్ వక్ర బుద్ధి.. 15మంది భారత్ పౌరులు మృతి..
పాకిస్తాన్ వక్రబుద్ధి ఏమాత్రం మారడంలేదు. బోర్డర్‌లో బరి తెగించి వ్యవహరిస్తూనే ఉంది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరోసారి ఉల్లంఘించి చాలామంది భారత పౌరులను బలితీసుకుంది. పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 50 మందివరకు గాయపడినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. %పాకిస్తాన్ వక్రబుద్ధి ఏమాత్రం మారడంలేదు. బోర్డర్‌లో బరి తెగించి వ్యవహరిస్తూనే ఉంది. భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో యుద్ధ పరిస్థితులు కమ్ముకొస్తున్నా.. తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నా.. ఉగ్ర శిబిరాలే టార్గెట్‌గా ఇండియన్ ఆర్మీ విరుచుకుపడుతున్నా.. దాయాది దేశంలో మార్పు కనిపించడంలేదు. గత కొద్దిరోజులుగా జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూనే ఉంది. పహల్గామ్ ఉగ్రదాడికి బదులుగా పాక్ ఉగ్రస్థావరాలే లక్ష్యంగా ఇండియన్ ఆర్మీ ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపు దాడులు చేపట్టింది. ఉగ్రస్థావరాలపై భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది. అదేసమయంలో.. పాక్ రేంజర్లు బోర్డర్‌లో రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారు. సరిహద్దుల్లో విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ భారత పౌరుల ప్రాణాలు తీస్తున్నారు.ఇండియన్ ఆర్మీ స్ట్రాంగ్ ఎటాక్‌తో.. ఏం చేయాలో అర్థం కాని పాక్ సైన్యం అమాయకులను పొట్టనబెట్టుకుంటోంది. మరోసారి సరిహద్దుల్లో కాల్పులు జరపడంతో 15 మంది భారత పౌరులు మృతి చెందగా.. 50 మందివరకు గాయపడినట్లు ఇండియన్ ఆర్మీ ప్రకటించింది. ఇక.. మృతుల్లో నలుగురు చిన్నారులు ఉన్నారు. మృతులతోపాటు గాయపడ్డవారంతా పూంచ్ జిల్లాకు చెందినవారిగా గుర్తించారు.గాయపడ్డవారిలోనూ పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. పూంచ్, తంగ్ధర్ సెక్టార్లలో పాక్ బలగాల కాల్పులు కొనసాగుతున్నాయని పేర్కొంది. సాధారణ నివాస ప్రాంతాలే లక్ష్యంగా పాక్ సైన్యం కాల్పులకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ తెలిపింది. అయితే.. భారత సైన్యం కాల్పుల్లో పలువురు పాక్ సైనికులు మృతి చెందినట్లు పేర్కొంటున్నారు.మొత్తంగా.. ఆపరేషన్ సిందూర్‌తో పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వగా.. ఎల్‌వోసీ వెంట గ్రామాలపై విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ పాక్ తన కుట్ర బుద్ధిని ప్రదర్శిస్తోంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండవ రోజు జమ్మూ కాశ్మీర్‌లోని కుప్వారాలోని కర్నా ప్రాంతంలో పాకిస్తాన్ సరిహద్దుల్లో మరో సారి కాల్పులకు బరితెగించినట్లు భద్రతా బలగాలు వెల్లడించాయి.. నిరంతరం.. కాల్పులు జరుపుతుండటంతో.. ఆర్మీ వెంటనే స్పందించి.. వారికి తగిన గుణపాఠం చెబుతోంది.. అయితే.. పాక్ సైన్యం కాల్పుల్లో పలువురు ఆర్మీ సిబ్బంది కూడా మరణించారు..
వాస్తవాధీన రేఖ వెంట కుప్వారా, బారాముల్లా, ఉరి, అఖ్నూర్ సెక్టార్లలో పాక్ కాల్పులకు దిగింది. కాల్పులతో పాటు ఆర్టిలరీ గన్స్‌ను కూడా పాక్ సైన్యం ప్రయోగించినట్లు అధికారులు తెలిపారు. పాక్ కవ్వింపు చర్యలను భారత్ సమర్థవంతంగా తిప్పికొట్టిందని పేర్కొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా..? ఏపీ, తెలంగాణ అలెర్ట్



భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో ఏపీ, తెలంగాణ అలెర్ట్ అయ్యాయి. రాబోయే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేలా అన్ని శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నాయి. అందులోనూ.. గత అనుభవాల దృష్ట్యా హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్ యాక్టీవ్‌పై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పెషల్ ఫోకస్ పెట్టడం ఆసక్తి రేపుతోంది.
ఆపరేషన్ సింధూర్ తర్వాత టెర్రర్ స్లీపర్ సెల్స్ యాక్టీవ్ కాబోతున్నాయా? నిఘా వర్గాల హెచ్చరికలతో స్లీపర్ సెల్స్‌పై ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయా? గత అనుభవాల దృష్ట్యా స్లీపర్ సెల్స్‌పై హైదరాబాద్ పోలీసు యంత్రాంగం డేగ కన్నేస్తోంది. మిస్ వరల్డ్ పోటీలు.. యుద్ధ సంకేతాలతో భాగ్యనగరం పోలీసులను ముఖ్యమంత్రి రేవంత్ అలెర్ట్ చేశారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కొనేలా తెలుగు రాష్ట్రాలు సన్నద్ధమవుతున్నాయి
పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత దేశంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరికల జారీ చేశాయి. దాంతో.. కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై.. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా భద్రత కట్టుదిట్టం చేయాలని, బలగాలు అప్రమత్తంగా ఆదేశించింది. ఈ క్రమంలోనే.. దేశంలో అలెర్ట్ కొనసాగుతోంది. పహల్గామ్‌లో ముష్కర కర్కశకాండ వెనుక లోకల్ స్లీపర్‌సెల్స్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. స్లీపర్ సెల్స్ హెల్ప్ లేకుండా ఇలాంటి దాడి చేయడం అసాధ్యమని భద్రతా వర్గాలు కూడా భావిస్తున్నాయి.అందుకు అనుగుణంగానే.. ఉగ్రవాదులు.. వారికి సహకరించినవారి ఇళ్లపై భారత ఆర్మీ ఇప్పటికే ఉక్కుపాదం మోపింది. ఇప్పుడు ఏకంగా.. ఆపరేషన్ సింధూర్‌తో %ూాఖ%లోని ఐదు ఉగ్ర స్థావరాలతోపాటు పాకిస్తాన్‌లోని నాలుగు టెర్రర్ క్యాంపులపై ఎయిర్ స్ట్రైక్ చేసి పాక్ ఉగ్రమూకల పీచమణిచింది. అయితే, గతంలో దేశంలో ఎక్కడ ఉగ్ర కుట్రలు బయటపడ్డా వాటికి సంబంధించిన లింకులు హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్‌కు కనెక్ట్ అయిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది.
ఒకవైపు మిస్ వరల్డ్ పోటీలు.. మరోవైపు వార్ ఇండికేషన్స్‌తో హైదరాబాద్‌పై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఆపరేషన్ సింధూర్, అనంతర పరిణామాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క సమీక్ష చేశారు. తెలంగాణలో భద్రత కట్టుదిట్టం చెయ్యాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రధానంగా.. ఎయిర్‌పోర్ట్‌లు, విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రత పెంచాలన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ అంతటా నిఘా వ్యవస్థ పటిష్టానికి ఆదేశించారు. కేంద్ర రక్షణ రంగ సంస్థల దగ్గర మరింత భద్రత పెంచాలన్నారు. తెలంగాణ పర్యటనకు వచ్చిన టూరిస్టులకు తగిన రక్షణ కల్పించాలని స్పష్టం చేశారు.అలాగే.. అత్యవసర పరిస్థితి ఎదురైతే నిత్యావసరాలకు ఇబ్బంది లేకుండా ఆహార నిల్వలు తగినంత ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. డెడికేటెడ్ మానిటరింగ్‌తో ఎప్పటికప్పుడు రిపోర్ట్‌లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. తక్షణ నిర్ణయాలకు వీలుగా 24/7 అందుబాటులో అందుబాటులో ఉంటామని సీఎం, డిప్యూటీ సీఎం తెలిపారు. అటు.. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిఘా వ్యవస్థ పనితీరును సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు.మరోవైపు.. ఆపరేషన్ సింధూర్ తర్వాత పరిస్థితులు, సన్నద్ధతపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని వివిధ శాఖల ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా.. విశాఖలోని తూర్పు నౌకాదళ కమాండ్ పరిధితో పాటు ఏపీలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న కీలకమైన రక్షణ రంగ సంస్థల దగ్గర భద్రత, తీరప్రాంత రక్షణపైనా చర్చించారు. ఎలాంటి పరిస్థితులైనా ఎదుర్కునేలా అన్ని స్థాయిల్లోనూ అధికారులు, సంస్థలు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వాల సన్నద్ధతపై కేంద్రం చేసిన సూచనలను పూర్తిగా అమలు చేయాలని.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంత జిల్లాల్లో భద్రతపై ప్రధానంగా దృష్టి పెట్టాలని మెరైన్ పోలీసులను ఆదేశించారు. నౌకాదళం, కోస్ట్‌గార్డు ఇతర రక్షణ దళాలతో సమాచారం పంచుకోవాలన్నారు. తిరుమల లాంటి ప్రదేశాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.మొత్తంగా.. భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న నేపథ్యంలో ఏపీ, తెలంగాణ అలెర్ట్ అయ్యాయి. రాబోయే ఎలాంటి పరిస్థితులైనా తట్టుకునేలా అన్ని శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నాయి. అందులోనూ.. గత అనుభవాల దృష్ట్యా హైదరాబాద్‌లోని స్లీపర్ సెల్స్ యాక్టీవ్‌పై రేవంత్ సర్కార్ స్పెషల్ ఫోకస్ పెట్టడం ఆసక్తి రేపుతోంది.

# జోరుగా ప్రభుత్వ భూములలో ఎర్ర మట్టి దందా



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ మండలంలోని కొటాలగూడ గ్రామంలో గ్రామ రెవెన్యూ సిద్ధలూరు పాగా సర్వే నెంబర్ , 176 ప్రభుత్వ భూమి నుండి మట్టి దందా జోరుగా సాగుతున్న అడిగే నాథుడే కరువయ్యాడు.

పగలు,రాత్రి అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న ఎవరు పట్టించుకోవడం లేదు. వికారాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూముల నుంచి మట్టిని అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. జోరుగా ఎర్ర మట్టి దందా సాగుతున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మట్టి టాక్టర్ టిప్పర్ ధర 6 వేల నుంచి 8 వేల వరకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. ఆయా గ్రామాల పరిధిలోని రెవెన్యూ పంచాయతీ కార్యదర్శులు మట్టి అక్రమ రవాణా జరుగుతున్న చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుడండంతో ప్రభుత్వ భూములు గుంతలుగా మారి చెడిపోతున్నాయి. మండల శాఖ అధికారులు తమ పరిధిలో జరిగే అభివృద్ధి పనులను, మట్టిని తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వకున్నా వ్యాపారులు తమ వ్యాపారాన్ని యధేశ్చగా కొనసాగిస్తున్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి మట్టి అక్రమ రవాణాను అరికట్టాలని వికారాబాద్ మండలంలోని పెద్ద ఎత్తున మట్టి అక్రమ రవాణా జోరుగా సాగుతున్న అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహారిస్తున్నా గ్రామంలో ఉన్న ప్రజలు కోరుతున్నారు అధికారుల స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూములు కాపాడిన బాధ్యత మన అందరి మీద ఉందని కొట్టలగూడ గ్రామ ప్రజలు తెలిపారు.

## పెళ్లి వేదిక పైన మాజీ శాసనసభ్యులు శ్రీ మహారెడ్డి భూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన గిరిజన నూతన వధూవరులు





సత్యమేవ జయతే బినారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గ పేద ప్రజల ఆశ జ్యోతి, నియోజకవర్గ అభివృద్ధి కాంక్ష, నిస్వార్ధ నాయకుడు గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ ప్రజల వివాహాలకు హాజరవుతున్న సమయంలో నర్సాపూర్ డిఎస్టి తండాలోని గిరిజనులు వారి సాంప్రదాయం ప్రకారం భాజా బజన్త్రీలతో స్వాగతం పలికి తలపాగ చుట్టిన గిరిజన సోదరులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ₹100116 లు లబ్ధి పొందుతున్న వధువు తల్లిదండ్రులు మహిళలు భూపాల్ రెడ్డి 07-05-2025 బుధవారం జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నూతన వధూవరులు భూపాల్ రెడ్డి వారికి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిఎస్టి తండా సర్పంచ్ రవీందర్ నాయక్, నర్సాపూర్ సర్పంచ్ హనుమంత్ ముదిరాజ్,నారాయణఖేడ్ మాజీ జెడ్పిటిసి రాథోడ్ లక్ష్మీబాయిరవీందర్ నాయక్, గంగాపూర్ చైర్మన్ నర్సింహారెడ్డి కో ఆప్షన్ నెంబర్ నవాబ్ నారాయణఖేడ్ నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షులు తుర్కపల్లి అంజాగౌడ్,తాలూకా కురుమ సంఘం ఉపాధ్యక్షులు మల్గొండ, నారాయణఖేడ్ మండల బిఆర్ఎస్ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, బిఆర్ఎస్ యువ నాయకులు బి సాయిలు ఎమ్మెల్సీలక్ష్మణ్ నాయక్ వివిధ గ్రామాలకు చెందిన నాయకులు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగించడమే ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన నివాళి: మెతుకు ఆనంద్...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా....బుధవారం వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్లి గారి కాంస్య విగ్రహావిష్కరణ మహెూత్సవములి కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి కాంస్య విగ్రహ మహెూత్సవ కార్యక్రమం అనేది పార్టీలకతీతమైన కార్యక్రమం కాబట్టి.. ఇక్కడున్న వారందరం రాజకీయాలు కాకుండా అంబేద్కర్ గారి ఆలోచన విధానాలను మరియు ఆశయాలను ప్రజలకు తెలియజేసే విధంగా మాట్లాడాలని కోరారు.ఇప్పటికీ మనదేశంలో అన్ని రకాల వివక్షలు మొత్తం నిర్మూలించబడలేదు కేవలం తగ్గాయన్నారు.సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ గారు తన జీవితాంతం కృషి చేశారు, మనం ఆ బాబాసాహెబ్ ఆశయాలు కొనసాగించడమే ఆ మహనీయునికి ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం..

### రూ. 2లక్షల జరిమానా

సత్యమేవ జయతే - నిర్మల్

నిర్మల్ : నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని అందకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు కల్పించవలసిన సౌకర్యాలపై ఆరా తీశారు.ఈ క్రమంలో కేంద్రంలో టెంట్, త్రాగునీరు వసతులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కొనుగోలు ప్రక్రియలో అలసత్వం కారణంగా రెండు లక్షల రూపాయల జరిమానా విధించారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి తరలించాలన్నారు. తేమ శాతం నిబంధనల మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. తగినన్ని గన్ని సంచులు, టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఇప్పటివరకు కొనుగోలు చేసిన



ధాన్యం వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తెలుపాలని కలెక్టర్ రైతులను కోరారు. ప్యాడీ క్లీనింగ్ యంత్రాల ద్వారా ధాన్యాన్ని శు భ్రపరచాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాలలో నిర్వహించిన పెళ్లి కార్యక్రమాలకు మరియు వివిధ కార్యక్రమాలకు హాజరై అందరికి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, మాజీ సర్పంచులు సుదర్శన్, పి. జైపాల్ రెడ్డి , రవి, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు నల్గొండ, యువత అధ్యక్షులు మచ్చేందర్, పిఏసియస్ చైర్మన్ నరసింహారెడ్డి,నాయకులు గోపాల్ రెడ్డి, గోపి నాయక్, సాయిలు,దస్తగిరి, శ్రీనివాస్, లక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు

## మున్సిపల్ పరిధిలోని ఎన్నెపల్లిలో 12అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.







సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లిలో 12 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన తరువాత బహిరంగ సభలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ మేధావి గొప్ప శాస్త్రవేత్త మనమందరము ఆయన బాటలో నడవాలని ఆయన కోరారు. మండలి చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. మాట్లాడుతూ మనమందరము ఎస్సీ ఎస్టీ బీసీలకు అందరికీ రిజర్వేషన్ తెచ్చిన ఘనత అయన కె దక్కిందని పిలుపునిచ్చారు.

పాల్గొన్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచిన అంశాలపై పోరాటం చేశాడని అన్నారు..

కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి, ఎస్పీ నారాయణరెడ్డి, మల్లేశం, శుభప్రద పటేల్, సుధాకర్ రెడ్డి

మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు బైండ్ల విజయకుమార్, మాజీ జడ్పిటిసిలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అంబేద్కర్,నాయకులు పిల్లార%శీ% మల్లేశం జగదీష్ అశోక్ రామచందర్ పెద్ది అంజయ్య బక్క యాదగిరి ప్రజాసంఘాలు నాయకులు, అన్ని పార్టీల కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం నుండి మహిళలకు పెన్షన్ ఇచ్చే కార్యక్రమని ప్రారంభిస్తాము.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా...వికారాబాద్ సత్య భారతి ఫంక్షన్ హాల్ లో కార్యకర్తల సమావేశం లో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రకటన చేశారు
వెయ్యి రూపాయలతో ప్రారంభించి దశలవారీగా సంవత్సరానికి 500 పెంచుతూ ఎన్నికల సమయం వరకు 2500 అందజేస్తామని ఆయన పేర్కొన్నారు
వికారాబాద్ సంస్థగత నిర్మాణ సనాయిక సమావేశంలో-
పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు.

## తాగునీటి సరఫరా పై ఇబ్బందులు తలెత్తొద్దు.. పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

### సత్యమేవ జయతే -పెద్దపల్లి



పెద్దపల్లి : జిల్లాలో ఎక్కడ కూడా తాగు నీటికి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ వేసవి కాలంలో తాగు నీటి సరఫరా పై అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ.. మిషన్ భగీరథ సోర్స్ గా తాగు నీటి సరఫరా చేయాలని, అనవసరంగా బోర్లు వేయవద్దని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర నీటి వనరుల పై ఆధారపడాలని అన్నారు. తాగు నీటి కోసం పంచాయతీ వద్ద అందుబాటులో ఉన్న నిధుల అత్యవసరంగా వాడుకోవాలని అన్నారు. వేసవి కాలంలో ఎక్కడా తాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలన్నారు.
ఎంపీడీవోలు సమస్యలు వచ్చిన వెంటనే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ ఇంటికి తాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన సామాజిక బాధ్యత.. హుస్నాబాద్ నియోజక వర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా చిగురుమామిడి మండలం లో రెండవ రోజు ముదిమాణిక్యం, రామంచ, చిన్న ముల్కనూర్, కొండాపూర్ గ్రామాలలో జేఏసీ మరియు ఐకేపీ మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు బుధవారం నిర్వహించారు. జేఏసీ నాయకులు గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతక ఈ డ్రగ్స్ ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా ,ఉద్యోగులుగా ,రాజకీయనాయకులుగా ,పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్థాంతరంగా చనిపోవడం కుటుంబాలలో కడువిషాదాన్ని నింపుతున్నాయన్నారు. పెళ్లి చేసుకున్న స్త్రీలు చిన్నవయసులోనే వితంతువులుగా మిగిలి పోవడం సమాజాన్ని పట్టిపీడిస్తుందన్నారు. డ్రగ్స్ తీసుకొని ఆరోగ్యంగా, ఆర్థికంగా, సామాజికంగా కృంగిపోవడం ఈ దేశానికి మంచిది కాదు. ఒకవైపు దేశానికి పాకిస్తాన్, చైనా, ఆఫ్ఘనిస్తాన్ దేశాలతో యుద్ధం పొంచి ఉంటే మన దేశాన్ని కాపాడుకోవాల్సిన యువత మత్తుకు బానిసలై చనిపోవడం దేశ శక్తిని కోల్పోతున్నాం అని అన్నారు, పోలీస్, నార్కోటిక్,ఎక్సైజ్ శాఖలు డ్రగ్స్ ని అరికట్టడానికి ప్రయత్నిస్తున్నప్పటికి ఇంకా విజృంభించి పల్లెలు దాకా వచ్చిందన్నారు.
సమాజంలో ఉన్న ప్రతి వర్గం పార్టీలకతీతంగా ఏకమై డ్రగ్స్ నీ నిర్మూలించినప్పుడే యువత ను కాపాడుకున్న అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కో ఆర్డినేటర్ ద్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్, లోడీ సంస్థ ప్రతినిధులు ఉప్పుల కుమారస్వామి,గాండ్ల పద్మ,జేఏసీ బాధ్యులు డాక్టర్ ఎదులపురం తిరుపతి, వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, ఎర్ర కార్తీక్, సెర్ప్ (ఐకెపి) సీసీ గంప సంపత్, పంచాయతీ కార్యదర్శిలు గాజుల శ్రీలక్ష్మి, అమృత వర్షిని, జగన్ గౌడ్, రమేష్, లక్ష్మారెడ్డి, అచ్చ రవి, వంగర మల్లేశం, రాజేశం, బాబు, వేణు, వెంకటేశం, లత, మంజుల, సత్తయ్య, ప్రేమలత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి.. తెలంగాణా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి..










వికారాబాద్ జిల్లా...జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశ%శీ% సత్యభారతి ఫంక్షన్ హాల్ వికారాబాద్ లో జరిగింది.ముఖ్య అతిథి గడ్డం ప్రసాద్ కుమార్ , డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గార్లు మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గారి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలతో మీటింగ్ పెట్టడం జరిగింది..
ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం కొరకు గ్రామ స్థాయి వరకు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు..
నియోజకవర్గ స్థాయి లో మీటింగ్ లు పెట్టాలి,
ఎవరైతే 2017 కంటే ముందు పార్టీ లో ఉన్నవారికి నూతన మండల అధ్యక్షులుగా, పార్టీ అధ్యక్షులుగా అవకాశం లో ఇవ్వాలని తెలిపారు.
3 సంవత్సరాల కంటే ఎక్కువ పార్టీ పదవుల్లో ఉంటే వారిని పై పదవులను ప్రోత్సహిస్తూ వేరే వారికి అవకాశం ఇవ్వాలని సూచించారని తెలిపారు.
కెసిఆర్ గత 10 సంవత్సరాల నుంచి మన ప్రాంతాన్ని తీవ్ర అన్యాయం చేశారని తెలిపారు.
జిల్లాకు సాగునీరు ఇవ్వకుండా, జిల్లాను ముక్కలు చేసి అభివృధి కాకుండ చేశారని తెలిపారు.
ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాకు సాగునీరు, తాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి
తెలిపారు.
వికారాబాద్ జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక చొరవ తీసుకుని అభివృధి చేస్తున్నాం అని తెలిపారు..
వికారాబాద్ జిల్లా లో అంతర్భాగం అయినటువంటి కొడంగల్ లో మెడికల్ కాలేజీ స్థాపించడం ద్వారా మనకు అభివృధి జరుగుతుందని తెలిపారు.
ముఖ్యంగా పార్టీకి వ్యతిరేకంగా కే టీ ఆర్ చేస్తునటువంటి వ్యాఖ్యలను కార్యకర్తలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఖండించాలని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే ఇచిన హామీల ప్రకారం మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 కి సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా లాంటి పథకాలు అందచేస్తునమని ఇది కార్యకర్తలు ప్రచారం చేయాలని తెలిపారు.
ఇందిరమ్మ ఇళ్లు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సూచించిన పెదవాళ్ళకే అర్హులకు ఇళ్లు కేటాయిస్తామని తెలిపారు.
రాజీవ్ యువవికాసం ద్వారా నిరుపేద నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం 4 లక్షల రూపాయల వరకు మంజూరు చేస్తామని తెలిపారు.
గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులను గుర్తించాలని తెలిపారు.రమేష్ మహారాజ్ టీపీసీసీ ఉపాధ్యకులు
అందరినీ కలుపుకొని పార్టీని బలోపెతం చేయాలి .
యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ
కార్యకర్తలను గుర్తించి వారికి ప్రాధాన్యత కల్పించి పల్లెల్లో పథకాలను ప్రచారం చేయించాలి..
శాసన సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకుని కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకొని పార్టీ బలోపేతం చేయాలని తెలిపారు.
గురునాథ్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్
పార్టీని కష్టపడి ఉత్సాహం తో పని చేస్తే స్తానిక సంస్థల్లో గెలుస్తాం.
ఈ కార్యక్రమంలో పీసీసీ సీనియర్ అధ్యక్షులు రమేష్ మహారాజ్, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి గారు, ఏఐసీసీ సంతోష్, పీసీసీ పరిశీలకులు వినోద్ కుమార్, నరేందర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ ధారా సింగ్, గ్రంథాలయ చైర్మెన్ రాజేశ్వర్ రెడ్డి, సత్యం నారాయణ, రత్నా రెడ్డి, మాజీ జడ్పీటీసీ లు, పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు, జిల్లా యువజన కాంగ్రెస్, ,బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వివిధ విభాగల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## కూలి రేట్లు పెంచాలని సిరిసిల్లలో వార్పిన్ కార్మికుల ధర్నా



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల : వార్పిన్ కార్మికుల పట్ల పాలిస్టర్ యజమానుల మొండి వైఖరిని నిరసిస్తూ సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పాలిస్టర్ వస్త్ర ఉత్పత్తి దారుల సంఘం కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం వార్పిన్ కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పవర్ లోన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మోసం రమేష్ మాట్లాడుతూ పాలిస్టర్ వస్త్ర యజమానులు వార్పిన్ కార్మికుల పట్ల పూర్తిగా నిర్లక్ష్య ధోరణి తో [illegible]. వార్పిన్ కార్మికులకు గత బతుకమ్మ చీరల పనికంటే రెండింతలు పని బారం పెరిగిందని, పనికి తగ్గ వేతనం ఇవ్వడానికి యజమానులు ముందుకు రావడం లేదన్నారు. యజమాల వైఖరికి నిరసనగా ఈరోజు నుండి నుండి కార్మికులు సమ్మెబాట పట్టినట్లు తెలిపారు. కార్మికుల కూలీ నిర్ణయం చేయవలసిన అధికారులు యజమానులకు అప్పుజెప్పడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు పేర్కొన్నారు.
స్థానిక చేనేత జౌళి శాఖ అధికారులు కార్మికుల విషయాన్ని అసలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బట్ట ఉత్పత్తి చేసేది కార్మికులైతే, వారితో మాట్లాడడానికి కూడా అధికారులు సమయం ఇవ్వడం లేదని, కార్మికుల కోసం ప్రవేశపెట్టిన పథకం యజమానుల పథకముగా మారిందన్నారు. యజమానులు తమ లాభాల గురించి ఆలోచిస్తున్నారే తప్ప కార్మికుల కు మెరుగైన వేతనం అందించాలన్న ఆలోచన ఏ మాత్రం చేయడం లే దన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కార్మికులకు న్యాయమైన కూలీ నిర్ణయించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులు సమస్యను పరిష్కరించని పక్షంలో గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. కార్మికులందరూ పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ, యూనియన్ అధ్యక్షులు సిరిమల్లె సత్యం, వైపనీ యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్, ఉడుత రవి, మచ్చ వేణు, వై పని, యూనియన్ జిల్లా నాయకులు ఒగ్గు గణేష్, ఎలికేటి శ్రీనివాస్, ప్రవీణ్ బూట్ల వెంకటేశ్వర్లు, దోమల రమేష్, చింత కింది సుధన్, పాల్గొన్నారు.

## కల్తీకల్లు, మాదక ద్రవ్యాల వినియోగంతో యువత నిర్వీర్యం



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : కల్తీ కల్లు, మాదకద్రవ్యాల వినియోగంతో యువత నిర్వీర్యంగా మారుతుందని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో సుబ్బ రామిరెడ్డి అన్నారు. బోధన్ పట్టణంలో సదరు శాఖ ఆధ్వర్యంలో కల్తీకల్లు, మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ లో ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన మాట్లాడారు.కల్తీకల్లు, మాదక ద్రవ్యాలను వినియోగిస్తూ యువత నిర్వీర్యం అవుతుందని అన్నారు. తక్కువ డబ్బులతో ఎక్కువ కిక్కు వస్తుందని ఆశతో వీటిని వినియోగిస్తున్నారని, దీంతో చిన్న వయసులోనే అనారోగ్యాలకు గురై, కుటుంబాల గురించి యోచించే విచక్షణ కోల్పోవడంతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని అన్నారు. పలు ప్రాంతాల్లో అందిన సమాచారం, సర్వేల మేరకు కల్తీకల్లు తోపాటు గంజాయి వినియోగానికి యువత బలవుతుందని గుర్తించి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ వారిచే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు.ముఖ్యంగా ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు అనారోగ్యానికి గురైతే సదరు కుటుంబీకులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని సుబ్బరామిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బోధన్ ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ బోధన్ ప్రాంతంలో పలువురు రోజువారి కూలీచేసుకొని జీవితాలు గడుపుతున్నారని.. ముఖ్యంగా నిరుపేదలు, కూలి పని చేసుకునే వారు కల్తీకల్లు సేవనానికి, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. ప్రజలకు ఈ విషయంలో అవగాహన కల్పించేందుకు ఎక్సైజ్ శాఖ తో పాటు ప్రభుత్వానికి చెందిన అన్ని శాఖల అధికారుల సమన్వయం ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ సీఐ వెంకటనారాయణ, ఎక్సైజ్ సీఐ భాస్కరరావు, ఎస్సైలు హబీబ్ ఖాన్, భాస్కరాచారి, ఐసీడీఎస్, సీడీపీవో పద్మ, బోధన్ పీఎల్ వీ పద్మాసింగ్, విద్యా వికాస్ విద్యాసంస్థల కరస్పాండెంట్ యార్లగడ్డ శ్రీనివాసరావు, బోధన్ పట్టణానికి చెందిన ప్రముఖులు ప్రతాప్ గుప్తా, పబ్బమురళి తోపాటు పట్టణంలోని పలువురు డ్రైవర్లు, కార్మికులు, యువకులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంలేని సమాజమే బీఆర్ఎస్ లక్ష్యం

**ఉగ్రవాదంలేని సమాజమే బీఆర్ఎస్ లక్ష్యం**

**_భారత ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు**

**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా**

**- రేపు మిట్టపల్లి గ్రామానికి కేటీఆర్ రాక: సండ్ర**



సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : ఉగ్రవాదం లేని సమాజం ఉండాలనేది బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, పాకిస్తాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం, ఇండియన్ ఆర్మీ సరైన రీతిలో బుద్ధి చెప్పడాన్ని హర్షిస్తున్నామని, దేశ సమగ్రత, సామరస్యాన్ని, దేశ పౌరులను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతుగా నిలుస్తుందని ఆ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు.

బుధవారం ఖమ్మంలోని తెలంగాణభవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, చంద్రావతితో కలిసి మాట్లాడారు. కొన్ని దశాబ్దాలుగా మన దాయాది దేశం పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని పోషిస్తూ భారత్, ఆఫ్ఘనిస్తాన్, రష్యాలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఉగ్రవాదుల తయారీ దేశంగా పాకిస్తాన్ ఉంటుందన్నారు. బంగ్లాదేశ్ దేశంగా ఏర్పడిన నాటినుంచి పాకిస్తాన్ భారతదేశ ఆస్తులను నష్టం చేకూర్చే ప్రయత్నం చేస్తుందన్నారు.తమ స్వలాభం కోసం కొన్ని దేశాలు పాకిస్తాన్‌కు మద్దతు తెలుపుతున్నాయన్నారు. దేశప్రజలు ముక్తకంఠంతో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలని కోరారు. ఉగ్రవాదం పెంచి పోషించే దేశాలను, ఉగ్రవాదాన్ని బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందన్నారు. భారత ఆర్మీకి బీఆర్ఎస్ సెల్యూట్ చేస్తుందని, ఇది మనం గర్వపడే సమయం, ఇందులో మనం కచ్చితంగా విజయం సాధిస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ ఉదయం 10గంటలకు బీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహావిష్కరణ చేసేందుకు తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నారని తెలిపారు. అంజనాపురంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద దిగి ర్యాలీగా మిట్టపల్లికి చేరుకుంటారని, అక్కడ బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొంటారని అన్నారు. పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఖమర్, పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు, భాషబోయిన వీరన్న, మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జిల్లా నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బొమ్మెర రామ్మూర్తి, లకావత్ గిరిబాబు, తాజుద్దీన్, పొట్ల శీను, ఉద్యమకారులు పగడాల నరేందర్, సతీష్, నాయకులు బంక మల్లయ్య, యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# : బోధన్ ఎంఐఎం పట్టణ అధ్యక్షుడిగా మీర్ ఇలియాస్ అలీ



సత్యమేవ జయతే - బోధన్

బోధన్ : ఎంఐఎం బోధన్ పట్టణ అధ్యక్షుడిగా మీర్ ఇలియాస్ అలిని నియామకం చేశారు. ఇందులో భాగంగా బోధన్ పట్టణ ఎంఐఎం నూతన కమిటీని హైదరాబాద్ లో ఎంపిక చేస్తూ ఆ పార్టీ అధినేతలు బుధవారం ఉత్తర్వులు అందజేశారు. అధ్యక్షుడిగా మీర్ ఇలియాస్ అలీ, ప్రధాన కార్యదర్శిగా అహ్మద్ బిన్ మోసిన్, కోశాధికారిగా ఖదీర్ ఖాన్, సంయుక్త కార్యదర్శులుగా అఖిల్ ఫారుకి, హాజీ బిల్డర్ ను ఎంపిక చేయడంతో పాటు కార్యవర్గ సభ్యులుగా షేక్ సలాం ఖాన్, మహమ్మద్ ఒమేర్, షేక్ అఫర్, షేక్ అయూబ్, మహమ్మద్ అల్తాఫ్, సమీర్ హుస్సేన్, సయ్యద్ సల్మాన్ అతర్, అబ్దుల్ రషీద్ అహ్మద్, రాశేద్ లను ఎంపిక చేశారు. కమిటీకి న్యాయ సలహాదారుగా న్యాయవాది వాజిద్ హుస్సేన్ ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మీర్ ఇలియాస్ అలీ మాట్లాడుతూ పార్టీ అధిష్ఠానం తనపై పెట్టిన నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వహిస్తానని, నియామకానికి సహకరించిన పెద్దలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోనస్ ఎగవేసేందుకే కొనుగోలు ఆలస్యం

**బోనస్ ఎగవేసేందుకే కొనుగోలు ఆలస్యం**

**_రైతాంగాన్ని నిలువు దోపిడీ చేస్తున్న కాంగ్రెస్**

**- ధాన్యం కొనుగోలులో అక్రమాలు**

**- సివిల్ సప్లయి టెండర్లలోనూ గోల్‌మాల్**

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



సత్యమేవ జయతే - హనుమకొండ

హనుమకొండ : బోనస్ ఎగవేసేందుకే ధాన్యం కొనుగోలు ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం హనుమకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలువు దోపిడీ చేస్తున్నదని, పండించిన ప్రతి పంటకూ కమీషన్ తీసుకుంటూ దాన్నే ఆదాయ మార్గంగా ఎంచుకుందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రూ. 1100 కోట్లు.. నిన్న సీసీఐ పత్తి కొనుగోళ్లలో రూ. 3000 కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. నిధులు, ఆర్థిక స్థితి బాగాలేదంటూనే కాంగ్రెస్ నాయకులు కుంభకోణాలు, అవినీతికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు నష్టపోతే కూడా కొనుగోలు చేయాలని పట్టించుకోవడం లేదన్నారు. టార్పాలిన్లు, మాయిశ్చర్ మిషన్ల కోసం రైతులు కొట్టుకుంటున్నారని అన్నారు. సివిల్ సప్లయి ధాన్యం కొనుగోలులో అవినీతి, అక్రమాల విషయంలో హైకోర్టు నోటీసులు జారీ చేసి 14 నెలలు గడుస్తున్నా 14 సార్లు వాయిదాలు కోరిన ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదంటే కుంభకోణం జరిగిందని ఒప్పుకున్నట్లేనా అని ప్రశ్నించారు. ఇటీవల వరంగల్ పర్యటనకు వచ్చిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గాల్లో వచ్చి గాలి మాటలు మాట్లాడారని అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు బ్రహ్మాండంగా జరుగుతుందని ప్రగల్భాలు పలుకుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాయిశ్చర్, వేయింగ్, గ్రేడింగ్ మిషన్, టార్పాలిన్ల వంటి వాటికి టెండర్లు ఇప్పుడు ఎందుకు పిలిచారని ప్రశ్నించారు. ఇందులో నిబంధనలకు విరుద్ధంగా పంజాబ్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు 25 శాతం ఎక్సెస్‌తో సమయం దాటిన తర్వాత సీజ్ చేసిన టెండర్ బాక్స్‌ను తెరిచి దాఖలు చేశారని, దీనిపై ప్రశ్నిస్తే పొంతనలేని సమాధానాలు చెపుతున్నారని పెద్ది ధ్వజమెత్తారు. ఇందులో పెద్ద మొత్తంలో కుంభకోణం జరిగిందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోని మంత్రుల నుంచి ఎమ్మెల్యేల వరకు కొనుగోళ్ల కుంభకోణానికి పాల్పడుతున్నారని, ఇది గత చరిత్రలో ఎప్పుడూ జరుగలేదన్నారు. అలాగే హైదరాబాద్, వరంగల్ సీసీఐ పత్తి కొనుగోలు విషయంలో రూ. 3వేల కోట్ల కుంభకోణం జరిగినా ప్రభుత్వం స్పందించడం లేదని సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల ఇన్వాల్మెంట్ లేనప్పుడు వారు ఎందుకు సమీక్షలు నిర్వహించడం లేదని ప్రశ్నించారు. కుంభకోణాలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొదట హైదరాబాద్‌లోని రీజనల్ మేనేజర్, ఆతర్వాత జనరల్ మేనేజర్ కార్యాలయాల ముట్టడి చేపట్టనున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, నాయకులు నయీముద్దీన్, బండి రజినీకుమార్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో ఉచిత శిక్షణ



సత్యమేవ జయతే - కొత్తగూడెం

కొత్తగూడెం : సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెం, సత్తుపల్లి ప్రాంత నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం ఏరియాలోని సింగరేణి కుటుంబాలు, మాజీ సింగరేణి ఉద్యోగుల, సింగరేణి ప్రాజెక్ట్ ప్రభావిత పునరావాస, పరిసర గ్రామాల నిరుద్యోగ యువతకు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులపై నిర్వహించే ఉచిత శిక్షణ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, శంషాబాద్, హైదరాబాద్ సహకారంతో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో మొత్తం 08 వృత్తి కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

1. డ్రైవాల్ %ట% ఫాల్స్ సీలింగ్ టెక్నీషియన్ %-% విద్యార్హత ఐటిఐ (డ్రాఫ్ట్ మెన్, సివిల్)/ డిప్లొమా, సివిల్)
2. వెల్డింగ్ %ట% ఫాబ్రికేషన్ టెక్నీషియన్ %-% విద్యార్హత ఐటిఐ (ట్రేడ్స్ మెన్ (వెల్డర్/ఫిట్టర్/ ఎలక్ట్రీషియన్)
3. ఆటోమొబైల్స్ %ట% టూ వీలర్ టెక్నీషియన్ %-% విద్యార్హత ఐటిఐ (మోటార్/ డీజిల్ మెకానిక్)
4. ఎక్స్ వేటర్ ఆపరేటర్ %-% విద్యార్హత డిప్లొమా/ఐటిఐ
5. ఫుడ్ %ట% బేవరేజ్ సర్వీస్ అసిస్టెంట్ %-% విద్యార్హత ఇంటర్ పాస్
6. ఆఫీస్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ %-% విద్యార్హత గ్రాడ్యుయేట్ (గర్ల్స్)
7. ఫీల్డ్ టెక్నీషియన్ %-% ఎయిర్ కండిషన్ %-% విద్యార్హత ఐటిఐ/డిప్లొమా
8. ఎలక్ట్రికల్ %ట% హౌస్ వైరింగ్ టెక్నీషియన్ %-% విద్యార్హత ఐటిఐ (ఎలక్ట్రీషన్)

కాలపరిమితి ఒక్క నెల, రెండు నెలల వరకు. ఎంచుకున్న కోర్సు బట్టి ఆన్ జాబ్ ట్రైనింగ్ ఇవ్వబడునని తెలిపారు. ఒక్కొక్క బ్యాచ్ కు 30 మందికి శిక్షణ ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన కొత్తగూడెం ఏరియా పరిసర గ్రామాలకు చెందిన 18 నుండి 28 సంవత్సరాల వయసున్న నిరుద్యోగ యువతీయువకులు తమ దరఖాస్తులను 31.05.2024 లోపు కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ మైనింగ్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (యం.వి.టి.సి) కార్యాలయం నందు సమర్పించాలన్నారు. దరఖాస్తుకు మూడు ఆధార్ కార్డు జిరాక్స్‌లు, విద్యా అర్హత సర్టిఫికెట్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ జిరాక్స్ జతచేయాలన్నారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే మొబైల్ నెంబర్ 9866117145 ను సంప్రదించాలని పేర్కొన్నారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రం : లక్ష్మీనారాయణ



సత్యమేవ జయతే - నల్లగొండ

నల్లగొండ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సీఐటీయూ నల్లగొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో బుధవారం మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగురవేసి ఆయన మాట్లాడారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచి కార్మికుల చట్టాలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ నిరంతరం కార్మిక, ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, పొన్న అంజయ్య, మత్స్య కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ముర్తి మోహన్, వెంకన్న, తవిటి వెంకటమ్మ, కాసర్ల స్వప్న, గుదుగుంట్ల రామకృష్ణ, పున్న ఆగయ్య, కర్నాటి రాములు, చింత భిక్షం, విజయలక్ష్మి, భాగ్యరేఖ, లింగయ్య పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

సత్యమేవ జయతే - వరంగల్

వరంగల్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. బుధవారం సీపీఎం పార్టీ మండల కమిటీ సమావేశం వర్ధన్నపేట నరసింహులు అధ్యక్షతన జరిగింది. ఈ కనకా రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ అనేక నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పై పోరు తప్పదన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక హామీలు ఇస్తూ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ , మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, అన్నెబోయిన రాజు, భైరగోని బలరాములు, ఇంజ ఎల్లయ్య, గోల్కొండ ఈదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : ఎస్ఐ రాజశేఖర్



సత్యమేవ జయతే - జహీరాబాద్

జహీరాబాద్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని హద్నూర్ ఎస్ఐ చల్ల రాజశేఖర్ అన్నారు. బుధవారం న్యాల్‌కల్ మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైబర్ నేరాలగాళ్ల మాయమాటలు విని ఉచ్చులో పడొద్దన్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నంబర్లు, ఓటీపీ వివరాలను ఎవరికి చెప్పవద్దన్నారు. బ్యాంకు లోన్‌లు ఇస్తామని ఫోన్‌లో చెబితే నమ్మి మోసపోవద్దని సూచించారు. ఐపీఎల్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ జోలికి యువత అసలు వెళ్లవద్దన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తప్పని సరిగా ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించాలని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలకు ఇస్తే సంబంధిత వాహన యాజమానిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శ్యామయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి: గన్నారపు రమేష్



సత్యమేవ జయతే - వరంగల్
వరంగల్ : కేంద్ర ప్రభుత్వం రూపొందించిన లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, కార్మికుల హక్కులు, కార్మిక చట్టాలు తిరిగి సాధించుకునే వరకు పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలని తిరిగి పునరుద్ధరించాలని మే 20న దేశ వ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. బుధవారం సీకేయం హాస్పిటల్ ఆర్ ఎం.ఓ డాక్టర్ మురళికి సమ్మె నోటీస్ అందజేసిన సందర్భంగా ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. వీటిని వెంటనే పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగా కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టం అమలు చేయాలన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, రైతు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర చెల్లించాలన్నారు. మతోన్మాద విధానాలు విడనాడి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు దామెర కృష్ణ, సీకేఎం హాస్పిటల్ అధ్యక్ష, కార్యదర్శులు కలకోట్ల రాజు, నాగవెల్లి శంకర్, శోభ, మాధవి, లక్ష్మి, వంశీ, శ్రీశైలం, స్వరూప, పద్మ, తదితరులు పాల్గొన్నారు .

## టీఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా ఊట్కూరి కృష్ణ



సత్యమేవ జయతే - నల్లగొండ
నల్లగొండ : టీఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన ఊట్కూరి కృష్ణ నియమితులయ్యాడు. తెలంగాణ మహానీయుల జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు, తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నిరసనోళ్ల బాలరాజు ఆదేశాల మేరకు బుధవారం నల్లగొండలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో కృష్ణతో పాటు జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు యడవల్లి మధుబాబు కృష్ణకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా టీఎమ్మార్పీఎస్‌ను బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. నియామకానికి సహకరించిన మండల, జిల్లా కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి : గురుజ రామచంద్రం



సత్యమేవ జయతే - మునుగోడు
మునుగోడు : అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుజ రామచంద్రం అన్నారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలో గల సీపీఐ కార్యాలయంలో జరిగిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సీపీఐ మండల 15వ మహాసభ సింగారం గ్రామంలో అధికారికంగా నిర్వహించేందుకు కార్యవర్గం ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ మహాసభలో భవిష్యత్ కార్యక్రమాల అమలు కోసం, పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి చేయాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఎలాంటి కొర్రీలు పెట్టకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు, మాజీ జడ్పీటీసీ గోల్కొండ లింగయ్య, కార్యవర్గ సభ్యుడు కాయిత వెంకన్న పాల్గొన్నారు.

### ఫార్మర్ ఐడీ నమోదును రైతులు సద్వినియోగం చేసుకోవాలి : లావణ్య

సత్యమేవ జయతే - జహీరాబాద్
జహీరాబాద్ : ఫార్మర్ ఐడీ నమోదును రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ మండల వ్యవసాయాధికారి లావణ్య సూచించారు. బుధవారం మండలంలోని శేఖాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఫార్మర్ ఐడీ నమోదుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతుకు 11 నంబర్లతో విశిష్ట సంఖ్య (యూనిక్‌కోడ్) ఫార్మర్ ఐడీని అందజేయనున్నామన్నారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో ఏరకమైన చట్టబద్ధత యాజమాన్య హక్కును కల్పించబోదని, ఇది కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాల ప్రామాణికంగా తీసుకుని రైతులకు ఫార్మర్ ఐడీని కేటాయించడం జరుగుతుందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఈ ఫార్మర్ ఐడీ అనుసంధానం చేయనున్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ఈమేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేపడుతున్నామన్నారు. రాష్ట్ర పథకాలకు ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు. దీని కోసం రైతులు అధార్ కార్డు, పట్టా పాసుబుక్కు, అధార్‌కు లింక్ చేసిన పోన్ నంబర్ తీసుకోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ నెల 31వ తెదిలోగా ప్రతి రైతుల ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ తప్పని సరిగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం : ఆర్డీవో మహిపాల్ రెడ్డి



సత్యమేవ జయతే - మెదక్
మెదక్ : రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఫైజాబాద్, అజ్జమర్రి గ్రామల్లో కొనసాగుతున్న భూ సమస్యలపై రైతులు అందజేసిన దరఖాస్తులను ఆర్డీవో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు భూ సమస్యలపై తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు వెళ్లాల్సివచ్చేదన్నారు.
కానీ, ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ సదస్సు ద్వారా రెవెన్యూ అధికారులకు క్షేత్రస్థాయిలో ఎవరెవరికి ఎలాంటి భూ సమస్యలు ఉన్నాయో అవగాహన వస్తుందన్నారు. ఈ రెవెన్యూ సదస్సులో రైతుల దగ్గర నుంచి పూర్తిగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు సహదేవ్, ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.
%ళి1:57-ాుపీ, 5/8/2025ఠ% ం91 91213 73951: ఎంద్

## సమ్మర్ క్యాంపులో విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలి : డీఈవో రేణుకాదేవి



సత్యమేవ జయతే - రంగారెడ్డి
రంగారెడ్డి : సమ్మర్ క్యాంపులు విద్యార్థుల ప్రతిభను మెరుగుపరచడమే కాకుండా సృజనాత్మకతను పెంపొందిస్తాయని డీఈవో రేణుకాదేవి అన్నారు. దోమ మండల పరిధిలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న సమ్మర్‌క్యాంపు, ఏఐ తరగతులను ఆమె సందర్శించి వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు.
డీఈవో మాట్లాడుతూ సమ్మర్ క్యాంపుల ద్వారా వెనుకబడిన విద్యార్థులకు ఇంగ్లీష్ ,మ్యాథమెటిక్స్‌తో పాటుగా బొమ్మలు గీయడం, రంగులు వేయడం, కంప్యూటర్ పరిజ్ఞానం, కల్చరల్ యాక్టివిటీస్ వంటి కార్యక్రమాల ద్వారా చైతన్యవంతులను చేయాలని క్యాంపు నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ షఫీ, ఏపీఎం సురేష్, గ్రామ యువకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు



సత్యమేవ జయతే - వికారాబాద్
వికారాబాద్ : మండల పరిధిలోని ఏక్‌మామిడి గ్రామానికి చెందిన బీజేపీ , కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది నాయకులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి , రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి కట్టుగా పనిచేస్తూ పార్టీని మండలంలో విస్తరించడానికి కృషి చేస్తామని అన్నారు. పార్టీ విధానాలకు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు, పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఎనలేని సేవలందించన కేసీఆర్‌కు అండగా ఉంటామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల గౌరవ అధ్యక్షుడు పట్లోళ్ల భరత్‌రెడ్డి, సలహదారు మందుల విజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్లు పురుషోత్తంచారి, శాంతికుమార్, ప్రచార కార్యదర్శి ఆసిరెడ్డిగారి వెంకట్‌రెడ్డి, యూత్ వైస్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నమ్మక ద్రోహం కాంగ్రెస్ నైజం

సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : బీసీ కులగణన తప్పులతడకగా చేసి.. ఆ వర్గాలకు ఏదో చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని బీసీ సంఘాల సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. లక్డీకాపూల్‌లోని హోటల్ అశోకలో బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు అధ్యక్షతన బుధవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీలపై కాంగ్రెస్ అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. సమావేశంలో పాల్గొన్న శాసనమండలి ఫ్లోర్ లీడర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ..కేంద్రం చేపట్టే కులగణన అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా చూడాలన్నారు. రాష్ట్రంలో కులగణనను చేస్తామంటే రేవంత్ రెడ్డి మాటలను నమ్మేందుకు సిద్ధంగా లేమన్నారు. నమ్మకం ద్రోహం కాంగ్రెస్ నైజం అన్నారు. తొలుత కులగణన చేస్తామని, 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చట్టబద్ధత కల్పిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి .. బీసీలందరూ ఉద్యమిస్తే కాని కులగణన చేపట్టలేదన్నారు. అది కూడా తప్పుల తడకగా చేశారని మధుసూదనాచారి ఆరోపించారు.



అనంతరం పలు తీర్మాణాలను ప్రవేశపెట్టారు. సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం వ్యవస్థాపకులు, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు,బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు సత్యం, నాయకులు.. ఆనంద్ గౌడ్, వెంకటేశ్, మల్లేశ్, రామకృష్ణయ్య, అంజి, అనంతయ్య, సతీశ్, రామకోటి, శంకరయ్య, పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ ఏఈ



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : కాంట్రాక్టర్ వద్ద లంచంతీసుకుంటూ ప్రగతినగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ జ్ఞానేశ్వర్ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్(ఎలీఫ్) సబ్‌స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఆపరేషన్)గా పనిచేస్తున్న జ్ఞానేశ్వర్.. తన పరిధిలోని మిథిలానగర్‌లో ఓ బిల్డింగ్ ముందు ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కేవీ లైన్ మార్చేందుకు నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ నుంచి రూ.50 వేలు లంచం డిమాండ్ చేయగా రూ.30వేలకు బేరం కుదిరింది.
ఆ తర్వాత రూ.15 వేలు తీసుకునేందుకు ఒప్పుకున్న జ్ఞానేశ్వర్ బుధవారం మధ్యాహ్నం తన కార్యాలయంలోనే రూ.10వేలు లంచం తీసుకుంటుండగా పక్కా సమాచారంతో అప్పటికే మాటువేసి ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. దాడుల్లో రంగారెడ్డి రేంజ్ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ ఆధ్వర్యంలో 4 గంటలపాటు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రగతినగర్‌లోని ఏఈ కార్యాలయం, నగరంలో ఆర్‌టీసీ క్రాస్‌రోడ్డులోని ఏఈ ఇంట్లోనూ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాగా కార్యాలయం సమీపంలోని కారులోను తనిఖీలు నిర్వహించడం గమనార్హం.

## ఆపరేషన్ సిందూర్' తర్వాత నకిలీ వార్తలు వైరల్ చేస్తున్న పాకిస్థాన్.. అప్రమత్తంగా ఉండాలి..!

ఆపరేషన్ సిందూర్ తర్వాత, పాకిస్తాన్ మళ్ళీ సత్యాన్ని దాచిపెట్టి, క్షేత్ర వాస్తవికత నుండి దృష్టిని మళ్లించడానికి తనకు తెలిసిన ఉపాయాన్ని ఆశ్రయించింది. పాత ఛాయాచిత్రాలు, వీడియోలను తప్పుగా చూపించడం ద్వారా కల్పిత వాదనలు చేయడం ప్రారంభించింది. దీంతో పాటు, ప్రజలు వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేయడం ప్రారంభించారు.%'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఉగ్రవాద శిబిరాలపై భారత సైన్యం క్షిపణి దాడులు చేసిన తర్వాత పాకిస్తాన్ తీవ్రంగా కృంగిపోయింది. ఈ భయాందోళనలో, పాకిస్తాన్ మీడియా, షరీఫ్ ప్రభుత్వం నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నాయి. ఈ దాడిలో చాలా మంది ఉగ్రవాదులు మరణించినట్లు వార్తలు వస్తున్నాయి.
నిజానికి, పాకిస్తాన్ తన బలహీనతను దాచుకోవడానికి నకిలీ వార్తల ద్వారా డిజిటల్ యుద్ధాన్ని ప్రారంభించింది. పాకిస్తాన్ అనుకూల సోషల్ మీడియా హ్యాండిళ్లు, ప్రభావవంతమైన రాజకీయ వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నారు. పాకిస్తాన్ సైన్యం అద్భుత సైనిక విజయాలు, వీరోచిత ప్రతీకార చర్యల గురించి కథలను వక్రీకరిస్తోంది.సత్యాన్ని దాచిపెట్టి, వాస్తవాల నుండి దృష్టిని మళ్లించడానికి పాకిస్తాన్ తనకు సుపరిచితమైన వ్యూహాలను ఆశ్రయించింది. పాత ఛాయాచిత్రాలను తిరిగి ఉపయోగించడం, పాత వీడియోలను తప్పుగా చూపించడం, పూర్తిగా కల్పిత వాదనలు చేయడం, వాటిని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ప్రారంభించింది పాకిస్థాన్.వారి లక్ష్యం స్పష్టంగా ఉంది. సమాచార రంగాన్ని అంత త్వరగా, అంత పెద్ద పరిమాణంలో అబద్ధాలతో నింపడం, వాస్తవాలకు, కల్పనలకు మధ్య తేడాను గుర్తించడం కష్టమవుతుంది. ఇది కేవలం తప్పుడు సమాచారం కాదు, వాస్తవికతను తప్పుదారి పట్టించడానికి, ప్రజలను తప్పుదారి పట్టించడానికి, ఈ ప్రాంతం అంతటా అవగాహనలను మార్చటానికి రూపొందించిన బాగా ప్రణాళికాబద్ధమైన ప్రచారం.బహవల్పూర్ సమీపంలో పాకిస్తాన్ సైన్యం భారత రాఫెల్ జెట్‌ను కూల్చివేసిందని తప్పుగా పేర్కొన్న వైరల్ చిత్రం దీనికి అత్యంత ప్రముఖ ఉదాహరణలలో ఒకటి. అయితే, ఈ ఫోటోను ఫ్యాక్ట్ చెక్ తోసిపుచ్చింది. ఈ చిత్రం వాస్తవానికి 2021లో పంజాబ్‌లోని మోగాలో జరిగిన % ప్రమాదానికి సంబంధించినది. దీనికి ప్రస్తుత సంఘటనలకు ఎలాంటి పోలిక లేదని నిర్ధారించింది.

# గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై భారత్ చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లు ఇవే!



భారత్ అన్నంత పని చేసింది. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలపై భారత ఆర్మీ.. ఆపరేషన్ సింధూర్ పేరుతో మెరుపుదాడులతో విరుచుకుపడింది. మొత్తం 9 ఉగ్రస్థావరాలు లక్ష్యంగా మిసైళ్ల వర్షం కురిపించింది. 100 మందికిపైగా ఉగ్రవాదులను సమాధి చేసి పాక్‌ను షాక్‌కు గురిచేసింది. దీంతో పాకిస్తానీలు వణికిపోతున్నారు. యుద్ధభయంతో ఎప్పుడు ఏం జరుగుతుందో... భారత్ ఎక్కడ దాడి చేస్తుందోనన్న ఆందోళనతో బిక్కచచ్చిపోతున్నారు. జమ్మూకశ్మీర్‌పై దశాబ్దాలుగా వివాదాన్ని కొనసాగిస్తున్న పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత్‌పై ఉగ్రమూకలను ఉసిగొల్పుతూనే ఉంది. వీటికి దీటుగా స్పందిస్తున్న భారత్.. ప్రతీకార దాడులతో బుద్ధి చెబుతున్నప్పటికీ దాయాది దేశం తీరు మారడం లేదు. ఇటీవల పహల్గామ్‌లోనూ అమాయకులైన పర్యటకులపై ఊచకోతకు పాల్పడింది. ప్రతీకారంగా పాక్ ఉగ్ర స్థావరాలపై భారత్ విరుచుకుపడింది. 'ఆపరేషన్ సింధూర్' పేరుతో దాడిచేసి పదుల సంఖ్యలో ముష్కర మూకలను మట్టుపెట్టింది. ఈ నేపథ్యంలో గత ఏడు దశాబ్దాల్లో పాక్‌పై మనం చేపట్టిన 10 కీలక సైనిక ఆపరేషన్లను పరిశీలిద్దాం..

**1. ఆపరేషన్ రిడిల్ (1965 ఇండో-పాక్ యుద్ధం)**

కశ్మీర్‌ను ఆక్రమించాలనుకునే ఉద్దేశంతో 1965లో ఆపరేషన్ జిబ్రాల్టర్ అండ్ గ్రాండ్ స్లామ్ అనే కోడ్‌తో పాకిస్తాన్ ప్రారంభించిన దాడికి భారత సైన్యం ప్రతిస్పందనగా ఆపరేషన్ రిడిల్ చేపట్టింది. పాకిస్తాన్ నియంత్రణ రేఖ (%ూాజ%)ని ఉల్లంఘించి జమ్ము కశ్మీర్‌లోకి ప్రవేశించడంతో, భారతదేశం సెప్టెంబర్ 6, 1965న పాకిస్తాన్‌లోని లాహోర్‌తో పాటు కసూర్‌లను లక్ష్యంగా చేసుకుని ఈ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ ఆపరేషన్ పాకిస్తాన్ సైన్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపింది.

**2. ఆపరేషన్ అబ్లేజ్ (1965 ఇండో-పాక్ యుద్ధం)**

ఆపరేషన్ అబ్లేజ్ కూడా 1965 ఇండో-పాక్ యుద్ధం సందర్భంలోనే జరిగింది. పశ్చిమ సరిహద్దులో రక్షణాత్మక వ్యూహంగా ప్రారంభించిన ఆపరేషన్ అబ్లేజ్, భారతదేశం-పాకిస్తాన్ సరిహద్దులో, ముఖ్యంగా రాన్ ఆఫ్ కచ్ ప్రాంతంలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, ఘర్షణల తర్వాత ఏప్రిల్ 1965లో భారత సైన్యం ముందస్తు సమీకరణ ప్రణాళిక చేపట్టింది. ఇది వెంటనే ప్రత్యక్ష యుద్ధానికి దారితీయకపోయినా, భారతదేశ సంసిద్ధతను ప్రదర్శించింది. 1965 ఆగస్టులో పూర్తి స్థాయి యుద్ధం ప్రారంభమయ్యే ముందు ఈ ఆపరేషన్ సైనిక సంసిద్ధతను పెంచడానికి వేదిక అయింది. ఆపరేషన్ రిడిల్, ఆపరేషన్ అబ్లేజ్ ఈ రెండు ఆపరేషన్లు పాకిస్తాన్‌ను సమర్థవంతంగా వెనక్కి నెట్టడంతో పాటు సోవియట్ యూనియన్ మధ్యవర్తిత్వం వహించిన తాష్కెంట్ ఒప్పందానికి దారితీశాయి.

**3. ఆపరేషన్ కాక్టస్ లిల్లీ (1971 ఇండో-పాక్ యుద్ధం)**

ఆపరేషన్ కాక్టస్ లిల్లీ ఈ ఆపరేషన్‌ని ది మేఘనా హెలి బ్రిడ్జి లేదా ది క్రాసింగ్ ఆఫ్ ది మేఘనా అని కూడా పిలుస్తారు. ఇది డిసెంబర్ 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో నిర్వహించిన వైమానిక దాడి ఆపరేషన్. మేఘనా నదిని దాటడానికి, అషుగంజ్ భైరబ్ బజార్ దగ్గర పాకిస్తాన్ బలమైన కోటను దాటుకుని ఢాకాకు చేరుకోవడానికి భారత సైన్యం, వైమానిక దళం సంయుక్తంగా ఆపరేషన్ కాక్టస్ లిల్లీ నిర్వహించాయి.

**4. ఆపరేషన్స్ ట్రైడెంట్ పైథాన్**

ఆపరేషన్స్ ట్రైడెంట్ %ఐ% పైథాన్ ఈ రెండు ఆపరేషన్స్ 1971 ఇండో-పాక్ యుద్ధంలో పాకిస్తాన్ ఓడరేవు నగరం కరాచీపై భారత నావికాదళం ప్రారంభించిన దాడి కార్యకలాపాలు. తూర్పు పాకిస్థాన్‌లో హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటున్న వేళ.. భారత్‌పై పాకిస్థాన్ దాడులకు తెగబడింది. ఇది కాస్త ఇరుదేశాల మధ్య యుద్ధానికి దారితీసింది. అదే సమయంలో 1971 డిసెంబర్ 4న.. కరాచీ నౌకాశ్రయం లక్ష్యంగా రంగంలోకి దిగిన భారత్ నౌకాదళం క్షిపణి బోట్లు.. ఊహించని రీతిలో పాక్ నౌకాదళ ఆస్తులు, ఇంధన నిల్వలను ధ్వంసం చేశాయి. ఆ యుద్ధంలో భారత్ నౌకాదళం ఆధిపత్యం కనబరచింది. చివరకు బంగ్లాదేశ్ ఏర్పాటుతో ఆ యుద్ధం ముగిసింది.

**6. ఆపరేషన్ మేఘదూత్ (సియాచిన్ సంఘర్షణ)**

లద్దాఖ్‌లోని సియాచిన్ గ్లేసియర్‌లో కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకు 'ఆపరేషన్ మేఘదూత్'ను భారత్ చేపట్టింది. సాల్టోరో రిడ్జ్‌పై పైచేయి సాధించిన భారత బలగాలు.. ఆ ప్రాంతంలో శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేశాయి. అత్యంత ఎత్తైన ప్రదేశంలోని ఆ యుద్ధభూమి భారత్‌కు ఓ వ్యూహాత్మక కేంద్రంగా మారింది. ఇప్పటికీ అక్కడ మన బలగాల గస్తీ ఉంటుంది.

**7. ఆపరేషన్ విజయ్ (1999 కార్గిల్ వివాదం)**

జమ్ము కశ్మీర్ కార్గిల్ సెక్టార్‌లో పాక్ సైన్యం అక్రమంగా చొరబడింది. దీంతో భారత్ ఆపరేషన్ విజయ్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో భారత్ వాయుసేన కూడా సైన్యానికి తోడ్పాటు అందించింది. భీకర యుద్ధంలో పైచేయి సాధించిన భారత్.. జులై నాటికి ఆ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. అందుకే జులై 26ను కార్గిల్ విజయ్ దివస్‌గా నిర్వహించుకుంటున్నాం.

**8. ఆపరేషన్ సఫేద్ సాగర్ (1999 కార్గిల్ వివాదం)**

ఆపరేషన్ సఫేద్ సాగర్ అనేది 1999 కార్గిల్ యుద్ధంలో భారత వైమానిక దళం పాత్రకు కోడ్‌నేమ్. నియంత్రణ రేఖ వెంబడి కార్గిల్ సెక్టార్‌లోని భారత స్థానాల నుండి పాకిస్తాన్ దళాలను తరిమికొట్టడానికి ఈ ఆపరేషన్‌లో వరుస వైమానిక దాడులు నిర్వహించారు. 1971 ఇండో-పాకిస్తాన్ యుద్ధం తర్వాత ఈ ప్రాంతంలో వైమానిక శక్తిని పెద్ద ఎత్తున ఉపయోగించడం ఇదే మొదటిసారి. ఫలితంగా కార్గిల్‌లో అన్ని వ్యూహాత్మక స్థావరాలను భారతదేశం విజయవంతంగా తిరిగి పొందింది.

**అనామక ఆపరేషన్ (2016 సర్జికల్ స్ట్రైక్స్)**

2016 సెప్టెంబర్‌లో జమ్ము కశ్మీర్ ఉరిలోని భారత సైనిక స్థావరంపై మిలిటెంట్లు దాడులకు తెగబడి 19 మందిని చంపేశారు. అనంతరం పది రోజుల తర్వాత వ్యూహాత్మకంగా స్పందించిన భారత సైన్యం.. పీవోకేలో ఉన్న ఉగ్ర స్థావరాలపై సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించి అనేక మంది ఉగ్రవాదులను అంతం చేసింది. సీమాంతర ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో సరికొత్త పంథాను అనుసరిస్తున్నట్లు ఆ ఘటనతో భారత్ నిరూపించుకుంది.

**9. ఆపరేషన్ బందర్ (2019 బాలాకోట్ వైమానిక దాడులు)**

పుల్వామాలో 2019 ఫిబ్రవరి 14న సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై దాడికి తెగబడిన ఉగ్రవాదులు.. 40 మంది సైనికులను పొట్టనపెట్టుకున్నారు. జైషే మహమ్మద్ ఈ దాడులు చేసినట్లు ప్రకటించుకుంది. దీనికి ప్రతీకారంగా బాలాకోట్‌లో జైషే ఉగ్ర స్థావరంపై ఫిబ్రవరి 26న భారత వాయుసేన వైమానిక దాడులు (%ధ్శిఖ్రీఐనెశీ కొ్తీఱఅఎవ%) చేసింది. 1971 యుద్ధం తర్వాత పాకిస్థాన్ భూభాగంలోకి వెళ్లి దాడులు చేయడం అదే తొలిసారి.

**10. ఆపరేషన్ సింధూర్ (2025 పహల్గామ్ దాడికి ప్రతీకారం)**

పహల్గామ్‌లో ఏప్రిల్ 22న అక్కడి పర్యటకులపై దాడి చేసిన ఉగ్రవాదులు.. 26 మందిని ఊచకోత కోశారు. కన్నవారి, కట్టుకున్నవారి కళ్లముందే ప్రాణాలు తీసిన తీరు యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించింది. దీనికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత్.. పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని మొత్తం తొమ్మిది ఉగ్ర స్థావరాలపై దాడులు చేసింది.

## పాకిస్తాన్‌కు నిద్రలేకుండా చేసిన మోదీ.. వణికిపోతున్న షాబాజ్ టీమ్..!

భారత్ వ్యూహం రచిస్తే ఎలా ఉంటుందో మరోసారి నిరూపించారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. వాస్తవానికి పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. తమపై భారత్ కత్తి దూస్తుందని పాక్ అంచనా వేసింది. అయితే.. దీనిని యాగీ చేయాలని పాక్ పన్నాగం పన్నింది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా కవ్వింపు చర్యలకు కూడా దిగింది.భారత్ వ్యూహం రచిస్తే ఎలా ఉంటుందో మరోసారి నిరూపించారు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. వాస్తవానికి పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. తమపై భారత్ కత్తి దూస్తుందని పాక్ అంచనా వేసింది. అయితే.. దీనిని యాగీ చేయాలని పాక్ పన్నాగం పన్నింది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా కవ్వింపు చర్యలకు కూడా దిగింది. దీంతో భారత్ రెచ్చిపోయి.. పాక్‌పై నేరుగా యుద్ధానికి దిగితే.. దానిని బూచిగా చూపించి.. భారత్‌పై ప్రపంచ దేశాలు ఆంక్షలు విధించేలా చేయాలన్నది పాక్ పన్నాగం. కానీ, ప్రధాని మోదీ మాత్రం పాక్‌కు ఆ ఛాన్స్ ఇవ్వలేదు. పక్కా వ్యూహంతో దెబ్బకొట్టారు. దీంతో ఇప్పుడు పాక్ ఉక్కిరి బిక్కిరి అవుతోంది.

భారత్ చేసింది యుద్ధ చర్య అంటూ గగ్గోలు పెడుతుంది పాకిస్తాన్. భారత్ పై ప్రతీకారం అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంది. సరైన సమయంలో సమాధానం ఇస్తామంటూ పాక్ ప్రగల్భాలు పలుకుంది. నిన్నంతా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వరుస మీటింగ్‌లు పెట్టి హడావుడి చేశారు. కానీ పాక్ ప్రధాని టీమ్ అంతా డీలాపడి కూర్చుంది. భారత్‌తో పెట్టుకుంటే రియాక్షన్ ఏ రేంజ్‌లో ఉంటుందో పాక్ పాలకులకు అర్థం కావడంతో వణికిపోతున్నారు. యుద్ధం ఆలోచన చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయోనని భయపడుతున్నారు.భారత్‌ను ఏకాకిని చేయాలని కుట్ర పన్నిన పాకిస్తానే ఇప్పుడు ఒంటరి



అయింది. నిజానికి ప్రపంచ వ్యాప్తంగా ఏ దేశం కూడా..ఉగ్రవాదాన్ని సమర్థించే పరిస్థితి లేదు. అందుకే

పాకిస్తాన్ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలపై పక్కా లెక్కతో దాడుల చేసింది భారత్. దీనిని ప్రపంచం కూడా హర్షించింది. ఇప్పుడు పాక్‌కు వాయిస్ లేకుండా పోయింది. అక్కడ ధ్వంసమైనవి ఏంటి? అంటే.. ఉగ్రవాద శిబిరాలే.. ఇక్కడ ప్రపంచ మద్దతు భారత్ కే ఉంది. ఈ సమయంలో చైనా సహా ఏ ఒక్క దేశమూ పాకిస్థాన్‌కు అండగా నిలవలేదు. అంతర్జాతీయంగా పాకిస్తాన్‌కు ఎలాంటి మద్దతు లేదు. దీంతో దాయాది ఒంటరి అయ్యింది.ఈ దాడులకు సంబంధించి లైవ్‌లో వార్తలు చదువుతున్న పాకిస్థాన్ కు చెందిన ఓ యాంకర్ లైవ్ లోనే వెక్కి వెక్కి ఏడ్చింది. ఈ వీడియో నెట్టింట ట్రెండింగ్ కావడంతో ఉగ్రవాదులు చనిపోతే ఏడుస్తారా అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు పాకిస్తాన్ పాలకులపై అక్కడి ప్రజలకు నమ్మకం లేదు. భారత్ మళ్లీ దాడి చేస్తే ఎదుర్కొనే సత్తా అక్కడ ఎవరికీ లేదని వారికి బాగా తెలుసు. అందుకే ఎక్కడ యుద్ధం వస్తుందోనని అక్కడి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంటి నుంచి బయటకు రావాలంటేనే అక్కడి ప్రజలు వణికిపోతున్నారు. అంతే కాకుండా మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందో అని డబ్బుల కోసం ఏటీఎంల ముందు బారులు తీరుతున్నారు. మొత్తంగా పాకిస్తాన్ పాలకులకు, ఆ దేశ ప్రజలకు నిద్రలేకుండా పోయింది.ఆపరేషన్ సింధూర్ తరువాత, పాకిస్తాన్ నుండి ఇటువంటి వీడియోలు వస్తున్నాయి. అక్కడ భయం స్పష్టంగా కనిపిస్తుంది. బయటపడిన వీడియోలో, పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో భయానక వాతావరణం కనిపిస్తోంది. సాధారణ ప్రజలు తమ ఇళ్లలోకి వెళ్లి అన్ని లైట్లు ఆపివేయమని ప్రకటనలు చేస్తున్నారు. పిల్లలను ఇళ్లలోనే ఉండమని సూచిస్తున్నారు. ఒకవైపు, ఈ వైమానిక దాడి తర్వాత పాకిస్తాన్ పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తోంది. మరోవైపు, భయం మరియు భీతి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## మూగబోయిన పాక్ ఆర్మీ గొంతు.. అసిమ్ మునీర్ మౌనం వ్యూహాత్మకమా?

ఆపరేషన్ సిందూర్ పేరుతో భారతదేశం చేసిన సర్జికల్ స్ట్రైక్ తర్వాత, పాకిస్తాన్‌లో ప్రకంపనలు చెలరేగాయి. అయితే, అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ ఇప్పటివరకు దీనిపై ఎటువంటి ప్రత్యక్ష ప్రతిస్పందన ఇవ్వలేకపోయారు. పాకిస్తాన్ ప్రభుత్వంలో అసిమ్ మునీర్ అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా పరిగణిస్తారు.ఆపరేషన్ సిందూర్ పేరుతో భారతదేశం చేసిన సర్జికల్ స్ట్రైక్ తర్వాత, పాకిస్తాన్‌లో ప్రకంపనలు చెలరేగాయి. అయితే, అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ ఇప్పటివరకు దీనిపై ఎటువంటి ప్రత్యక్ష ప్రతిస్పందన ఇవ్వలేకపోయారు. పాకిస్తాన్ ప్రభుత్వంలో అసిమ్ మునీర్ అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా పరిగణిస్తారు. ఈ మొత్తం ఆపరేషన్ గురించి అతను మౌనంగా ఉన్నాడు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే ఇది అతని వ్యూహామా లేక భారతదేశ సైనిక శక్తి ముందు అతని నిస్సహాయతా? అన్నదీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది అమాయక పౌరులు మరణించారు. దీంతో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై భారతదేశం ఆపరేషన్ సిందూర్ నిర్వహించింది. ఈ దాడులు పూర్తిగా ఖచ్చితమైనవి, సమతుల్యమైనవి, శక్తివంతమైనవిగా అభివర్ణించింది భారత్ సైన్యం. దీని తరువాత వెంటనే, పాకిస్తాన్ ప్రధాన మంత్రి షాబాజ్ షరీఫ్ స్పందించారు. దీనిని యుద్ధ చర్యగా అభివర్ణించారు. ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. అయితే, ఈ మొత్తం సంఘటనపై అసిమ్ మునీర్ మౌనంగా ఉన్నారు. ప్రతి సాధారణ సంఘటనపై ఎల్లప్పుడూ ముందుకు వచ్చి తమ గళాన్ని వినిపిస్తూ ఉంటారు. కానీ ఈ సమయంలో వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నాడు పాక్ ఆర్మీ చీఫ్.

అసిం మునీర్ మౌనం అతనికి సైన్యం నుండి పూర్తి మద్దతు లభించడం లేదని సూచిస్తుందని నిపుణులు అంటున్నారు. రిటైర్డ్ మేజర్ జనరల్ రాజన్ కొచ్చర్ ప్రకారం, పాకిస్తాన్ సైన్యంలోని చాలా మంది సీనియర్ అధికారులు మునీర్ నాయకత్వంపై అసంతృప్తిగా ఉన్నారు. అందుకే, ప్రస్తుత సంక్షోభ సమయంలో, ఎటువంటి నిర్ణయాత్మక చర్య తీసుకోవడం కంటే తెరవెనుక ఉండటమే తెలివైన పని అని వారు భావిస్తున్నారు. భారతదేశం జరిపిన సర్జికల్ స్ట్రైక్ పాకిస్తాన్ సైనిక, రాజకీయ బలహీనతను మరోసారి బయటపెట్టింది.భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటుందని భయపడి, పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి విధించింది. అదే సమయంలో, పాకిస్తాన్ రక్షణ మంత్రి, ప్రభుత్వ అధికారులు శరీర భాషలో భయం స్పష్టంగా కనిపిస్తుంది. భారత నిపుణుడు లెఫ్టినెంట్ జనరల్ డి.పి. పాండే స్పందిస్తూ.. అసిమ్ మునీర్ పూర్తిగా ఒత్తిడిలో ఉన్నాడని, అతని మౌనం పాకిస్తాన్‌లో అంతర్గత స్థాయిలో సామరస్యం లోపించిందని పాండే అన్నారు.ఇంతలో, ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు అసిమ్ మునీర్ పై విమర్శల దాడి చేశారు. భారతదేశంతో వివాదానికి జనరల్ మునీర్ నిరంకుశ స్వభావం,



వ్యక్తిగత ఆశయం కారణమని వారు పేర్కొన్నారు. పాకిస్తాన్ సైన్యం స్వయంగా సీమాంతర ఉగ్రవాదానికి ఒక వ్యవస్థీకృత నిర్మాణంగా పనిచేస్తుందని వారు అంటున్నారు. ఈ అంశంపై ప్రభుత్వ అత్యవసర సమావేశాన్ని కూడా ఇమ్రాన్ పార్టీ బహిష్కరించింది.

అసిం మునీర్ మౌనం భారతదేశ సైనిక ప్రతిస్పందన ప్రభావాన్ని చూపించడమే కాకుండా, పాకిస్తాన్ అంతర్గత రాజకీయ, సైనిక సంక్షోభాన్ని కూడా సూచిస్తుంది. అయితే, ఈ మౌనం ఏదైనా పెద్ద ఎత్తుగడకు సన్నాహమా లేక భారతదేశ దౌత్య, సైనిక ఆధిపత్యానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ఓటమినా అనేది ప్రశ్న..!

# యవ్వనాన్ని ప్రసాదించే దివ్యమైన ఔషదం..
# అన్ని వ్యాధులకూ ఒకే ఆన్సర్ అశ్వగంధ..

నేటి బిజీ లైఫ్‌లో మన శరీరం అనేక రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లను ఎదుర్కొంటుంది. అటువంటి పరిస్థితిలో, మన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఈ సవాళ్లతో పోరాడే శక్తిని మన శరీరానికి అందించే అశ్వగంధ ఒక సూపర్ ఫుడ్.
అశ్వగంధ శక్తి స్థాయిలను పెంచుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీన్ని రోజూ తీసుకోవడం వల్ల అలసట, ఒత్తిడి, వ్యాధులతో పోరాడవచ్చు. ఆరోగ్యకరమైన జీవితం కోసం మీ ఆహారంలో అశ్వగంధను చేర్చుకోండి.
అశ్వగంధ అనేది చాలా సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న ఒక అద్భుతమైన మూలిక. ఇది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది.
అశ్వగంధ తీసుకోవడం వల్ల కలిగ్గే లాభాలు గురించి ఇక్కడ తెలుసుకుందాం.



అశ్వగంధను ఎలా ఉపయోగించాలి
అశ్వగంధ పొడి: మీరు ప్రతిరోజూ 1-2 గ్రాముల అశ్వగంధ పొడిని పాలలో కలిపి తీసుకోవచ్చు.
అశ్వగంధ కషాయం: అశ్వగంధ, దాల్చిన చెక్క, తులసిని నీటిలో మరిగించి కషాయాలను తయారు చేయండి.
అశ్వగంధ టీ: అశ్వగంధ పొడితో కూడిన టీ మార్కెట్‌లో సులభంగా దొరుకుతుంది.
అశ్వగంధ తైలం: అశ్వగంధ నూనెతో మర్దన చేయడం కూడా మేలు చేస్తుంది.
అశ్వగంధ పాలు: అశ్వగంధ పొడితో పాలను తినండి.
అశ్వగంధ మిఠాయి: మార్కెట్‌లో లభించే అశ్వగంధ మిఠాయిని తినండి.
అశ్వగంధ చాలా ప్రయోజనకరమైన మూలిక..
ఒత్తిడి ఉపశమనం: అశ్వగంధ ఒక సహజ అడాప్టోజెన్, ఇది శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది.
బలం, శక్తి: ఇది శారీరక, మానసిక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది, తద్వారా అలసట, బలహీనతను నివారిస్తుంది.
ఇమ్యూనిటీ బూస్టర్: అశ్వగంధ రోగనిరోధక శక్తిని పెంచుతుంది, తద్వారా అంటువ్యాధులు, వ్యాధుల నుండి రక్షిస్తుంది.
హార్మోన్ బ్యాలెన్స్: అశ్వగంధ ముఖ్యంగా మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను సమతుల్యం చేస్తుంది.పురుషులలో టెస్టోస్టెరాన్‌ను పెంచుతుంది.
కీళ్ల నొప్పులు: ఇది కీళ్లలో వాపు, నొప్పి నుండి ఉపశమనాన్ని అందిస్తుంది.
గుండె ఆరోగ్యం: అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను సమతుల్యంగా ఉంచుతుంది. అశ్వగంధ రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది.



నిద్రలేమి సమస్యకు.. మీరు నిద్రలేమితో ఇబ్బంది పడుతుంటే, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. ఇది ఒత్తిడిని తగ్గించి మంచి నిద్రను పొందేందుకు సహాయపడుతుంది.అశ్వగంధ పొడిని పాలలో కలిపి రాత్రి పడుకునే ముందు తాగండి.. ఇది మేలు చేస్తుంది.
కీళ్ల నొప్పుల సమస్యకు.. మీరు కీళ్ల నొప్పులు లేదా వాపులతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి.
రోగనిరోధక శక్తి పెంచేందుకు.. మీ రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నప్పటికీ, మీరు తరచుగా అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, మీరు అశ్వగంధ పొడిని తీసుకోవాలి. దీనితో మీరు అనేక వ్యాధులను నివారించవచ్చు.

## జీడిపప్పు పాలు ఎప్పుడైనా తాగారా?
## దీనితో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు..



**జీడీపప్పు పాలు తయారీ విధానం:** ముందుగా జీడిపప్పును పాన్‌లో వేసి దోరగా వేయించుకోవాలి. అవి చల్లారక మిక్సీ గిన్నెలో వేసుకుని తగనని నీళ్లు చేసుకుని మెత్తగా పేస్ట్‌లా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత దాన్ని మెత్తటి క్లాత్‌లో కి మార్చుకుని తగనన్ని నీళ్లు పోసుకుంటూ వడకట్టుకుంటే జీడిపప్పు పాలు రెడీ అయిపోతుంది. ఈ పాలన డైరీ పాలలానే టీ, కాఫీ, ఫుడ్ ప్రొడక్ట్స్ లో కూడా వాడుకోవచ్చని ఆహార నిపుణులుచెబుతున్నారు.అలాగేజీడిపప్పుపాలవల్లకలిగేఆహార ప్రయోజనాలను తెలుసుకుందాం.
**గుండె ఆరోగ్యం మెరుగు:** జీడిపప్పు పాలలో మోనో అన్‌శాచురేటెడ్, పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. అందువల్ల ఇది అద్భుతమైన గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. జీడిపప్పు పాలలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉంటుందని.. ఈ రెండూ గుండె జబ్బులను నివారించడంలో సాయం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.
**బరువు తగ్గుదల:** జీడిపప్పు ఎక్కువగా తీసుకుంటే బరువు పెరుగుతారు. పరిమితంగా తింటే బరువు తగ్గేందుకు దోహదపడుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు.. మీ గుండెను ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడే ప్రయోజనకరమైన కొవ్వులను ఇది అందిస్తుంది. అలాగే జీడిపప్పు పాలలో ఎల్-అర్జినైన్‌తో సహా మొక్కల ఆధారిత ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వాస్కులర్ సర్క్యులేషన్, రియాక్టివిటీని మెరుగుపరుస్తుంది.
**కళ్లకు మంచిది:** జీడిపప్పు పాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ల ఆరోగ్యానికి మంచిది. ఇది కళ్ళలో ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్యులార్ దెబ్బతినకుండా నిరోధిస్తుంది. జీడిపప్పులో ఉండే జియాక్సంతిన్, లుటీన్ అనే యాంటీఆక్సిడెంట్లు కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.
**మెరుగైన రోగనిరోధక శక్తి:** జీడిపప్పు పాలలో జింక్, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్ కారణంగా.. జీడిపప్పు పాలు శరీరంలోని వాపు ప్రక్రియలను తగ్గిస్తుంది.
**ఎముకలకు బలం:** జీడిపప్పు పాలను రెగ్యులర్‌గా మీ డైట్‌లో చేర్చుకుంటే.. విటమిన్ కే లోపాన్ని నివారించవచ్చు. అలాగే, కాల్షియం వంటి ఇతర అవసరమైన పోషకాలతో జత చేసినప్పుడు, విటమిన్ కే ఎముక సాంద్రత నిర్వహణను ప్రోత్సహిస్తుంది. ఇది ధృఢమైన ఎముకలకు దోహదపడుతుంది.

# ప్రతి అమ్మాయి 25 ఏళ్ల తర్వాత ఈ ఆహారాలు తప్పక తీసుకోవాలి.. లేదంటే మునుముందు ఆ సమస్యలు తప్పవు

ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి..
ఆడ పిల్లలు కౌమార దశలో ఆరోగ్య ఆహారం తీసుకోకుంటే జీవితాంతం అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి. ముఖ్యంగా 25 ఏళ్ల వయస్సులో చదువు, వృత్తి, వివాహం మొదలైనవన్నీ వారి జీవితంలో ముఖ్యమైన భాగంగా మారతాయి. ఈ వయసులో కొందరు అమ్మాయిలు మాస్టర్స్ డిగ్రీ చదివితే, మరికొందరేమో ఉద్యోగాలు చేస్తుంటారు. మరికొందరు పోటీ పరీక్షలకు సిద్ధమవుతుంటారు. బిజీ లైఫ్‌లో పోషకాహారానికి దూరం అవుతుంటారు. ఈ వయసులో అమ్మాయిల ఆరోగ్యాన్ని మంచి స్థితిలో ఉంచడానికి, హార్మోన్ల సమతుల్యతను కాపాడుకోవడానికి, ఎనర్జిటిక్‌గా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలి. పీరియడ్స్, మూడ్ స్వింగ్స్ నుంచి కూడా రక్షిస్తుంది. అమ్మాయిల ఆరోగ్యం పదిలంగా కాపాడుకోవడానికి 25 ఏళ్ల తర్వాత ఏయే ఆహారం తీసుకోవాలో పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..
**ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేట్లు...** కార్బోహైడ్రేట్లు శక్తిని ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తాయి. స్త్రీలలో కండరాల కంటే కొవ్వు కణాలు ఎక్కువగా ఉంటాయి. దీని కారణంగానే వారు బరువు త్వరగా పెరుగుతారు. శారీరక శ్రమ చేసేవారిలో కొవ్వు వేగంగా పెరగదు. శరీరాన్ని శక్తివంతంగా ఉంచడానికి కాంప్లెక్స్ పిండి పదార్థాలు తీసుకోవాలి. కాంప్లెక్స్ పిండి పదార్థాలు తృణధాన్యాలు, వోట్స్, హెూల్ వీట్ పాస్తాలో సమృద్ధిగా ఉంటాయి.
**ఆరోగ్యకరమైన కొవ్వులు...** శరీరానికి ఆరోగ్యకరమైన కొవ్వు కూడా అవసరం. అసంతృప్త కొవ్వు ఆరోగ్యకరమైనదిగా పరిగణించబడుతుంది. సాల్మన్ ఫిష్, బాదం, వాల్‌నట్స్, ఇతర నట్స్, ఆలివ్ ఆయిల్, ఫిష్ ఆయిల్‌లో అసంతృప్త కొవ్వులు ఉంటాయి.
ఆరోగ్యకరమైన కొవ్వులు తీసుకోవడం వల్ల శరీరంలో సెరొటోనిన్ అనే హ్యాపీ హార్మోన్ స్థాయి పెరుగుతుంది. ఇది మనసు సంతోషంగా ఉండేలా చేస్తుంది. దీనితో పాటు రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఎముకల నొప్పిని నివారిస్తుంది.
**ఐరన్...** సాధారణంగా అమ్మాయిలలో పీరియడ్స్ కారణంగా ఐరన్ లోపం ఎక్కువగా కనిపిస్తుంది. కాబట్టి వారు ఐరన్ రిచ్ ఫుడ్స్ తీసుకోవాలి. బీట్‌రూట్, ఉసిరి, పాలకూర, దానిమ్మ వంటి వాటిల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది.
**ఫైబర్..** ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సగానికి పైగా వ్యాధులు



జీర్ణక్రియ సరిగా జరగకపోవడం వల్లనే వస్తాయి. చాలా మంది పచ్చి కూరగాయలు లేదా సలాడ్ తినడం ఇష్టపడరు. అయితే మీ ఆరోగ్యం బాగుండాలంటే పచ్చి కూరగాయలను తప్పకుండా తినండి. ఆడపిల్లల ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన ఫైబర్ వీటిలో చాలా ఉంటాయి.

# మైండ్ చురుగ్గా ఉండేందుకు అద్భుతమైన ప్రాణాయామం..



ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి.. వర్షం కారణంగా వాతావరణం మళ్లీ మారిపోయింది. వర్షాకాలం వచ్చినప్పుడల్లా చాలా మందిలో మూడ్ మారిపోతుంది. చాలా మందికి ఈ సమయంలో పనిలో నీరసంగా, సోమరితనంగా అనిపిస్తుంది. ఈ కాలంలో ప్రజల కార్యకలాపాలు తగ్గుతాయి. అలాంటప్పుడు మిమ్మల్ని మీరు చురుకుగా ఉంచుకోవడం చాలా కష్టం. శారీరక శ్రమ లేకపోవడం కూడా ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో కొన్ని సాధారణ ప్రాణాయామం మీరు చురుకుగా ఉండటానికి సహాయపడుతుంది. మిమ్మల్ని చురుకుగా ఉంచే రెండు ప్రాణాయామ భంగిమల గురించి తెలుసుకోండి.
**ఈ ప్రాణాయామాలు సోమరితనం నుండి బయటపడటానికి సహాయపడతాయి:**నాడిశోధన ప్రాణాయామ: ఈ ప్రాణాయామం మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది. దీని రెగ్యులర్ అభ్యాసం అధిక రక్తపోటు, నిద్రలేమి, మైగ్రేన్, ఒత్తిడి, కోపం, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. అలాగే ఇది సహనం, మానసిక ప్రశాంతత, నిర్ణయం తీసుకునే సామర్థ్యం, ఏకాగ్రతను పెంపొందించడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి మీరు మీ వెన్నెముక నిటారుగా,. భుజాలు సడలించి పద్మాసన స్థితిలో కూర్చోండి. ఇప్పుడు మీ కుడి బొటన వేలితో మీ కుడి ముక్కు రంధ్రాన్ని మూసివేసి, ఎడమ ముక్కు రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత కుడి నాసికా రంధ్రం ద్వారా నిదానంగా శ్వాస వదలాలి. అప్పుడు మీ కుడి చేతి ఉంగరపు వేలితో మీ ఎడమ ముక్కు రంధ్రాన్ని మూసివేసి, కుడి నాసికా రంధ్రం ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. అలాగే ఎడమ నాసికా రంధ్రం ద్వారా ఊపిరి పీల్చుకోండి. ఈ ప్రాణాయామం 4 నుండి 5 నిమిషాలు చేయండి. ఇది సోమరితనం నుంచి బయటపడటానికి సహాయపడుతుంది.ఈ ప్రాణాయామం శరీరంలోని టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి సహాయపడుతుంది. శ్వాసను సులభతరం చేయడానికి మరియు శరీరానికి శక్తినివ్వడానికి, రక్తాన్ని శుద్ధి చేయడానికి కూడా సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాణాయామం అలసటను తగ్గించి శరీరాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఈ ప్రాణాయామం చేయడానికి పద్మాసన స్థితిలో కూర్చుని ఆపై మీకు నచ్చిన భంగిమలో మీ చేతులను మీ మోకాళ్లపై ఉంచండి. ఇప్పుడు లోతైన శ్వాస తీసుకోండి. నెమ్మదిగా ఊపిరి పీల్చుకోండి. దీన్ని కనీసం 20 నుంచి 30 సార్లు రిపీట్ చేయండి. ఈ ప్రాణాయామం మీ సోమరితనాన్ని వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇలా క్రమం తప్పకుండా ప్రాణాయామం, యోగాభ్యాసం చేయడం వల్ల సోమరితనం తొలగిపోవడమే

# ఈ రకమైన చాక్లెట్ తింటే..
# మెదడు, గుండె ఆరోగ్యంగా పని చేస్తాయి!!



కొంత మందికి చాక్లెట్స్ అంటే చాలా ఇష్టం. చిన్న వారి నుంచి పెద్ద వారి వరకూ చాక్లెట్లను ఇష్టంగా తింటారు. కొంత మంది అయితే అదే పనిగా తింటూంటారు. కానీ ఏదైనా అతిగా అయితే అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. అలాగే చాక్లెట్స్ కూడా మితంగా తినొచ్చు. కానీ మరీ ఎక్కువగా తినకూడదు. దీంతో ఎక్కువగా నోటి, దంత సమస్యలు తలెత్తుతాయి. కానీ వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్.క్రమం తప్పకుండా ఒక చిన్న ముక్క డార్క్ చాక్లెట్ తింటే.. ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. డార్క్ చాక్లెట్ లో కూడా మనకు మంచి చేసే పోషకాలు ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్లు, యాంటీ యాక్సిడెంట్లు, ఖనిజాలు శరీరానికి ఎంతో హెల్ప్ చేస్తాయి. అయితే ఈ డార్క్ చాక్లెట్ ను ఎలా తీసుకోవాలి? ఏ విధంగా తీసుకుంటే మనల్ని రక్షిస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం.
**మెదడు ఆరోగ్యం:**టీ, కాఫీలతో ఇలాంటి ఆహార పదార్థాలు తీసుకుంటున్నారా.. అయితే మీకు ఈ జబ్బులు రావడం గ్యారెంటీ! డార్క్ చాక్లెట్ తినడం వల్ల జ్ఞాపక శక్తి పెరగడంతో పాటు.. మెదడు చురుకుగా పని చేస్తుంది. ఈ చాక్లెట్ లో ఉండే ఫ్లవనాయిడ్స్ మెదడు ఆరోగ్యంలో కీలక పాత్ర పోషిస్తాయి. మెదడు కణాలు దెబ్బతినకుండా చూస్తాయి.
**డయాబెటీస్ కంట్రోల్ లోకి వస్తుంది:**అదేంటి చాక్లెట్ తీపి కదా.. తింటే డయాబెటీస్ పెరుగుతుంది అని అనుకుంటున్నారా. అయితే డార్క్ చాక్లెట్ మాత్రం.. రక్తంలోని షుగర్ స్థాయిలను తగ్గిస్తుంది. అలాగే తరచూ తింటూ ఉంటే టైప్-2 డయాబెటీస్ రాకుండా బాగా వర్క్ అవుతుందని అంటున్నారు నిపుణులు. చర్మానికి రక్షణగా:డార్క్ చాక్లెట్ చర్మ రక్షణకు చాలా బాగా పని చేస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. స్కిన్ హెల్దీగా ఉండేలా చూస్తుంది. అలాగే డార్క్ చాక్లెట్ తినడం ఇష్టం లేని వారు ఫేస్ ప్యాక్ గా కూడా వేసుకోవచ్చు. ఇలా చేస్తే ముఖంపై ఉన్న మృత కణాలు తొలగిపోతాయి. అలాగే ఇందులో అధికంగా ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి కనుక.. యూవీ కిరణాల నుంచి కూడా చర్మాన్ని రక్షిస్తుంది.
**మూడ్ ని మార్చుతుంది:**ఒక్కోసారి మనకు చాలా ఆందోళనకు గురి అవుతూ ఉంటాయి. వర్క్ టెన్షన్ లేదా ఇంట్లోని ఇబ్బందుల కారణంగా సతమతమవుతూ ఉంటాయి. మనసు చిక్కాకుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో డార్క్ చాక్లెట్ తింటే తేలికగా అనిపిస్తుంది. ఈ చాక్లెట్ ఎండార్ఫిన్స్ ఉత్పత్తిని చేస్తాయి. వీటి కారణంగా వెంటనే మూడ్ మారి, యాక్టీవ్ గా అవుతారు.
**గుండె ఆరోగ్యంగా ఉంటుంది:** డార్క్ చాక్లెట్ తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. దీని వల్ల రక్త పోటు వచ్చే రిస్క్ తగ్గుతుంది. అలాగే రక్త నాళాలు మెరుగ్గా పని చేస్తాయి. క్రమం తప్పకుండా డార్క్ చాక్లెట్ ను ఓ చిన్న ముక్క తింటే గుండె జబ్బులు వచ్చే అవకాశం తక్కువగా ఉంటుంది.

## ఎడిటోరియల్

# రవీంద్రుడు.. దేశభక్తి పరాయణుడు

ఒక కలం, ఒక గళం, ఒక పదమై, ఒక పాటై, ఒక సంగీతమై, కవిత్వమై, రచనా వ్యాసంగమై కేవలం వంగ భూమినే కాకుండా యావత్ భారతాన్ని, ప్రపంచాన్ని అలరించింది. రవీంద్రనాథ్ ఠాగూర్‌ను సాహితీ వినీలాకాశంలో ధ్రువతారగా నిలబెట్టింది. విశ్వకవిగా పేరుగడించిన రవీంద్రనాథ్ ఠాగూర్ బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణించాడు. కవిగా, రచయితగా, సంఘసంస్కర్తగా బహుముఖ పాత్ర పోషించాడు. అనితర సాధ్యమైన ప్రజ్ఞాపాటవాన్ని ప్రదర్శించాడు. బ్రిటీషు పాలనకు వ్యతిరేకంగా గళమెత్తాడు. బెంగాల్ పునరుజ్జీవన ఉద్యమంలో కీలక భూమిక పోషించాడు. భారతదేశానికి అర్థవంతమైన జాతీయ గీతం 'జనగణమన..' రచించాడు. బంగ్లాదేశ్ జాతీయ గీతాన్ని కూడా రవీంద్రుడు రచించాడు. ఎక్కడ ప్రతిభ ఉన్నా గుర్తించి గౌరవించడం వలన మన గొప్పదనం ప్రస్ఫుటమవుతుంది. మన వ్యక్తిత్వం సమాజానికి అవగతమవుతుంది.దురదృష్ట వశాత్తూ ఇలాంటి లక్షణాలు వర్తమాన సమాజంలో మచ్చుకైనా కానరావు. అహం స్వవినాశనానికి దారితీయడమే కాకుండా, సమాజ వికాసానికి కూడా అడ్డుకట్టగా మారుతుంది. ప్రజ్ఞాపాటవాలు స్వయం కృషితో మాత్రమే సిద్ధిస్తాయి. ఆసక్తి, పట్టుదల వలన అనితర సాధ్యమైన ప్రతిభ స్వంతమవుతుంది. ఎలాంటి కృషిలేకుండా వడ్డించిన విస్తరిలా ప్రతిభ మన ముంగిట వాలదు. ప్రతిభను ప్రపంచానికి వెల్లడి కాకుండా అడ్డుకోవడం వలన అంతిమంగా నష్టమే వాటిల్లుతుంది. ఇతరులలోని ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడం వలన సమాజానికి మేలు జరుగుతుంది. ప్రతిభకు ఎల్లలులేవు. భాషాభేదాలు అడ్డురావని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిరూపించాడు. బెంగాలీ భాష పట్ల అమితమైన అభిమానమున్నా, ఇతర భాషల్లోని సాహిత్యాన్ని ఆస్వాదించి, అభినందించి, భారతదేశాన్ని ప్రపంచ సాహితీ రంగంలో అగ్రపథంలో నిలిపిన రవీంద్రుడు విశ్వకవిగా విశేష ఖ్యాతినార్జించాడు. రవి గాంచని చోటును కవి గాంచునన్న నానుడిని నిజం చేసిన రవీంద్రుని ప్రతిభ అనన్యసామాన్యం.తన ఆలోచనలను కవిత్వీకరించి పాశ్చాత్య ప్రపంచానికి సైతం అందించిన ఘనత రవీంద్రునిదే. రవీంద్రుని బాల్యమంతా దాదాపుగా ఒంటరిగానే గడిచింది. సహజమైన విద్యకు అలవాటుపడ్డ రవీంద్రుడు స్వేచ్ఛయుతమైన, జ్ఞానసంపన్నమైన, భయం లేని నూతన ప్రపంచం కోసం పరితపించాడు. బాల్యంలోనే ఒక మంచి కవిగా, రచయితగా పేరు గడించాడు. విమర్శకుల ప్రశంసలు పొందాడు. శాంతి నికేతన్‌ను స్థాపించి, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాడు. గురువులకు, విద్యార్థులకు మధ్య అవ్యాజ్యమైన ఆత్మీయతలతో కూడిన వాతావరణాన్ని సృష్టించాడు. సాహిత్యం పట్ల, కళల పట్ల విద్యార్థులకు మక్కువ కలిగించాడు. రవీంద్ర నాథ్ ఠాగూర్ 'గీతాంజలి' విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. సాహిత్యంలో నోబెల్ బహుమతిని సంపాదించి పెట్టింది. భారతదేశంలోనే కాదు ఆసియాలో తొలి నోబెల్ బహుమతి గ్రహీతగా రవీంద్రునికి అవకాశం దక్కింది. 'గీతాంజలి' రవీంద్రుని సాహితీ వనంలో విరబూసిన మనోహరమైన కవితాకుసుమం. రవీంద్రుని కావ్య శైలికి, సహజత్వానికి, చైతన్యవంతమైన, అర్థవంతమైన ప్రపంచ నిర్మాణానికి 'గీతాంజలి' ఒక మచ్చుతునక. ప్రకృతిని ఆస్వాదిస్తూ, ప్రకృతి ఒడిలో ప్రశాంతమైన వాతావరణంలో పెరుగుతూ, పెద్దలను గౌరవిస్తూ, క్రమశిక్షణతో జ్ఞానాన్ని ప్రసాదించే చదువులను అభ్యసిస్తూ, సృజనాత్మకతను అలవరచుకుని రవీంద్రనాథ్ ఠాగూర్ బహుముఖ ప్రజ్ఞాపాటవాలను స్ఫూర్తిగా తీసుకుని, ఆయన ఆదర్శాలను దేశభక్తిని, మానవతావాదాన్ని పెంపొందించుకోవాలి. అదే విశ్వకవికి మన మందించే నిజమైన నివాళి.

# యుద్ధమే పరిష్కారమా?



ఇరవై అయిదు మంది పర్యాటకులతో సహా 26 మంది అమాయకులను బలిగొన్న పహల్గాం ఉగ్రదాడి మొత్తం దేశంలో ఆగ్రవేశాలను కలిగిస్తున్నది. 2019లో ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదానికి ముగింపు పలికినట్లే అంటూ భారత ప్రభుత్వం ఇప్పటి వరకు చేస్తున్న ప్రచారం భగ్నం కావడంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆత్మరక్షణలో పడింది. అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని, ఉగ్రవాద ముప్పు లేదని, పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని ప్రపంచం ముందు ఉంచిన చిత్రం భగ్నం కావడంతో ప్రభుత్వం అచేతనంగా నిలబడిపోయింది. ఈ సందర్భంగా ఇటు భారత్‌లో, అటు పాకిస్థాన్‌లో యుద్ధం మేఘాలు ఆవహిస్తున్నాయి. ఎప్పుడైనా యుద్ధం ప్రారంభం కావచ్చనే ఉద్రిక్త పరిస్థితులు కల్పించేందుకు రెండు దేశాల ప్రభుత్వాలు శక్తివంచన లేకుండా ప్రయత్నం చేస్తున్నాయి.అయితే, తమ పాలనా వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ విధంగా చేస్తున్నాయా? అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఉగ్రదాడికి దారితీసిన పరిస్థితులను లోతుగా పరిశీలించి, బాధ్యులపై ఎటువంటి చర్యకు ఉపక్రమించే సాహసం మోడీ ప్రభుత్వం చేయడం లేదు. పాకిస్థాన్‌తో యుద్ధానికి దిగడమే సమాధానంగా చిత్రీకరించే ప్రయత్నం జరుగుతున్నది. మరోవంక, దేశ ప్రజలు సైతం గతంలో బాలకోట్, సర్జికల్ స్ట్రైక్ వంటి ఘటనలతో ప్రధాని నరేంద్ర మోడీని ఆధునిక జేమ్స్ బాండ్‌వలే జరిపిన ప్రచారానికి ప్రభావితమై ఇప్పుడు కూడా మరేదో అద్భుతం చేయబోతున్నారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. అంతేగాని ఈ ఉగ్రదాడిలో బహిర్గతమైన ప్రభుత్వ వైఫల్యాలు, రాజకీయ పక్షాల దివాలాకోరు విధానాలను గమనించలేకపోతున్నారు.ఉగ్రదాడిలో చనిపోయిన వారిపట్ల మనందరికీ సానుభూతి కలుగుతున్నది. వారి కుటుంబాల పట్ల ఆవేదన వ్యక్తం అవుతున్నది. అయితే, కేవలం నలుగురు ఉగ్రవాదులు వచ్చి ఎదురుగా మతం అడుగుతూ కాల్పులు జరుపుతుంటే ఒక్కరు కూడా ఎదిరించే ప్రయత్నం చేయలేదు. కనీసం ఆ తుపాకీ గుండ్ల నుండి తప్పించుకొనే ప్రయత్నం చేయలేదు. ఒక్కరైనా ఎదురు తిరిగి, ఒక తుపాకిని లాక్కునే ప్రయత్నం చేసినా మిగిలిన ముగ్గురు ఉగ్రవాదులు పారిపోయి ఉండేవారు. ఇంతమంది చనిపోయేవారు కాదు. అంటే జమ్మూకశ్మీర్ వంటి సున్నిత ప్రాంతాలకు వెళ్లే ప్రజలను ఉగ్రవాదం ఎదుర్కొనే విధంగా సంసిద్ధులను చేయకుండా, అంతా ప్రశాంతంగా ఉందనే మాయమాటలతో ప్రభుత్వం వారిని వంచనకు గురిచేసిందా? అనే ప్రశ్న తలెత్తుతున్నది. పైగా, 26 మందిలో 20 మంది ఉగ్రవాదులు కోరగానే తమ ప్యాంట్‌లు తీసివేశారు. ఎట్లాగూ చంపుతారని తెలిసినా ఒకరు కూడా ఎదురు తిరిగే ప్రయత్నం చేయలేదు. ఉగ్రవాదులను కట్టడిచేసే ప్రయత్నం చేసింది కేవలం చనిపోయిన ఏకైక ముస్లిం వ్యక్తి కావడం గమనార్హం.భారత ప్రజలలో ఇంతటి పిరికితనాన్ని నింపిన ఘోర అపరాధానికి మన రాజకీయ నేతలే బాధ్యులని చెప్పక తప్పదు. హిందువులను గుర్తించి ఉగ్రవాదులు చంపివేయగానే ఈ ఉగ్రదాడికి మతం రంగు పూసే ప్రయత్నం జరిగింది. ఈ ప్రయత్నంలో కశ్మీర్ లోయలో మొదటిసారిగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రజలు రోడ్లపైకి రావడం, నిరసనలు తెలపడం వంటి చైతన్యాన్ని గమనించలేకపోతున్నారు. ప్రజల ఆగ్రవేశాలు చూసిన తర్వాతనే దేశంలో రాజకీయ పక్షాలు అన్ని ఈ ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించడం ప్రారంభించాయి. మొదటిసారిగా జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఉగ్రదాడిని వ్యతిరేకిస్తూ ప్రత్యేక సమావేశం జరిపి ఓ తీర్మానం చేసింది. ఉగ్రదాడి జరగగానే రాష్ట్ర ప్రభుత్వంపై నెపం నెట్టివేసే ప్రయత్నం జరిగింది. అక్కడ ఎన్నికలు జరపాలని ఆదేశించిన సుప్రీం కోర్టును తప్పుబడుతూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం జరిగింది. భద్రతా దళాలకు తెలపకుండా పర్యాటక స్థలాన్ని తెరవడంతో ఈ ముప్పు జరిగింది అంటూ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. అయితే వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. ఆర్టికల్ 370 కారణంగా ఉగ్రవాదం అదుపులోకి వచ్చిందని అమిత్ షా చేసిన ప్రచారం ఈ సందర్భంగా తీవ్రమైన హాని కలిగించిందని చెప్పవచ్చు. నిఘా వైఫల్యం అంటూ జరిగిన ప్రచారం కూడా అబద్ధమని తర్వాత తెలిసిపోయింది. మన భద్రతా దళాలు జరుపుతున్న నిర్విరామ కృషి కారణంగా జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం చాలా వరకు అదుపులోకి వచ్చింది. ఒక విధంగా శైవ దశలో ఉంది. అంతమాత్రం చేత ఉగ్రముప్పు పూర్తిగా నిర్మూలించామని చెప్పడం ప్రజలను వంచించడమే అవుతుంది.

2001లో ఉగ్రదాడులలో 4,000 వేల మందికిపైగా చనిపోతే ఆ సంఖ్య 2024లో 128కి తగ్గింది. అయినా కనిష్ట స్థాయి లో 121 మాత్రమే మృతి చెందిన 2012 నాటి స్థాయికి ఆ తర్వాత మనం చేరుకోలేదని గమనించాలి. వేల సంఖ్యలో ఉన్న ఉగ్రవాదుల సంఖ్య ప్రభుత్వ లెక్కల ప్రకారం 60కు తగ్గిపోయింది. అయినప్పటికీ ఐదారుగురు ఉగ్రవాదులు ఉన్నప్పటికీ ఎక్కడో ఒక చోటు దాడులు చేసే ప్రయత్నం చేస్తూనే ఉంటారు. స్థానికంగా కొందరి సహకారం సంపాదిస్తూనే ఉంటారు. వారు సాధారణంగా భద్రతా దళాలు సమీపంలో లేని ప్రాంతాలను ఎన్నుకుంటారు.ఈ విధంగా పహల్గాం దాడి జరిపారు. తమ ఉనికి చాటుకోవడం కోసం, ఉగ్రవాదాన్ని కశ్మీర్ లోయ నుండి లేకుండా చేశామని ప్రభుత్వ ప్రచారాన్ని కొట్టివేయడం ద్వారా ఉగ్రవాదులతో ఆత్మస్థైర్యం నింపడం కోసం ఈ విధంగా చేసి ఉండవచ్చు. అయితే, ఉగ్రవాదాన్ని యుద్ధం ద్వారా పరిష్కరింపలేం. తమ దేశంపై యుద్ధం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి తరచూ చేస్తున్న ప్రకటనలు చూస్తుంటే ఓ విధంగా యుద్ధాన్ని పాకిస్తాన్ కోరుకుంటుందనే అభిప్రాయం కలుగుతుంది. ఎందుకంటే పాకిస్తాన్ సైన్యం, ప్రభుత్వం తమ దేశ ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. విశేష ప్రజాదరణ గల ఇమ్రాన్ ఖాన్‌ను జైలులో పెట్టి, దాదాపు ప్రతిపక్షం లేకుండా వారు దేశాన్ని పతనం వైపు తీసుకు వెడుతున్నారనే ఆగ్రవేశాలు వారిలో వ్యక్తం అవుతున్నాయి. యుద్ధం ద్వారా ప్రజలు దృష్టి మళ్లించే అవకాశం కలుగుతుంది. యుద్ధం అంటూ జరిగితే భారత్‌కు పాకిస్తాన్ సరితూగలేదనడంలో సందేహం లేదు. కానీ, ప్రస్తుత ప్రపంచ భౌగోళిక, రాజకీయ పరిస్థితులు యుద్ధానికి అనుకూలంగా లేవు. రష్యా వంటి బలమైన దేశం రెండు, మూడు వారాలలో ఉక్రెయిన్‌ను ఆక్రమించుకుంటామని యుద్ధం ప్రారంభించి మూడు ఏళ్లయినా బయటపడలేకపోవడం గమనార్హం.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ జరిపే పోరాటానికి ప్రపంచ దేశాలు మద్దతు ప్రకటిస్తున్నాయి గాని వారెవ్వరూ పాకిస్తాన్ పోషిస్తున్న సీమాంతర ఉగ్రవాదాన్ని గత రెండు వారాలలో ఖండించకపోవడం గమనార్హం. డొనాల్డ్ ట్రంప్ అయితే భారత్ తన స్నేహితుడు అంటూనే, పాకిస్తాన్ కూడా స్నేహితుడు అనడం గమనార్హం. కేవలం మాటల సహాయంతో ప్రయోజనం ఉండదు. క్షేత్రస్థాయిలో సహాయం చేయగల రష్యా, ఇజ్రాయిల్ రెండూ ఇప్పుడు తామే పొరుగు దేశాలలో యుద్ధాల్లో తలమునకలై ఉన్నాయి. యుద్ధం అంటూ జరిగితే మూడు వైపులా సన్నద్ధం కావాల్సి ఉంటుందని గ్రహించాలి. చైనా మనపై యుద్ధాని దిగకపోయినా తన సైనిక దళాలను సరిహద్దులకు తరలిస్తే మనం కూడా జాగ్రత్తగా ఉండాల్సిందే. అదే విధంగా బంగ్లాదేశ్ వైపు నుండి కూడా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి సరిహద్దుల్లో జరగలేదని గమనించాలి. కాబట్టి ఇది పూర్తిగా అంతర్గత భద్రతా యంత్రాంగం వైఫల్యంగా ముందుగా గుర్తించాలి. అందుకు జమ్మూకశ్మీర్ డిజిపి, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ నేతృత్వంలోని పౌరపోలీసులు మాత్రమే బాధ్యత వహించాలి. పోలీస్ చట్టం, 1861 ప్రకారం, పోలీసుల పని నేరాలను నిరోధించడం, గుర్తించడం, శాంతిభద్రతలను కాపాడటం.జమ్మూకశ్మీర్‌లో 64,000 మంది పోలీసు అధికారులతో పాటు బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, ఐటిబిఎఫ్ వంటి కేంద్ర దళాలు కలిపి రెండు లక్షలకు పైగా సాయుధ దళాలు ఉన్నాయి. తాజా సమాచారం ప్రకారం సిఆర్‌పిఎఫ్ మాత్రమే ఆ ప్రాంతంలో 75 బెటాలియన్లు మోహరించింది ఒక బెటాలియన్ దాదాపు 1000 మంది పోలీసు అధికారులు, సైనికులు ఉంటారు. పర్యాటక ప్రాంతాలను గుర్తించి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడమో, ఆ విధంగా చేయలేని పక్షంలో పర్యాటకులు పర్యటించకుండా ఆంక్షలు విధించడంతో వారు చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో పూర్తిగా వైఫల్యం చెందారని స్పష్టం అవుతుంది. ముఖ్యంగా పర్యాటక ప్రాంతాలలో సరైన బందోబస్తు ఏర్పాట్లు చేసి, కఠినమైన పెట్రోలింగ్‌ను ప్రతిరోజూ పర్యవేక్షిస్తూ ఉండాలి. దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు కొన్ని రోజులుగా ఆ ప్రాంతాలలో తిరుగుతున్నా, నిఘా సమాచారం ఉన్నా కట్టడి చేయలేకపోయారు. వారు సరిహద్దు దాటి వచ్చారు. ఆ నలుగురూ నేరుగా పాకిస్తాన్ సైనిక శిక్షణ పొందారని చెబుతున్నారు. ఇదంతా అంతర్గత భద్రతా యంత్రాంగం ప్రాథమిక వైఫల్యాన్ని సూచిస్తున్నది.నిఘా సమాచారం ఎప్పుడూ నిర్దుష్టంగా ఉండదు. అందుచేత నిఘా సమాచారం ఉన్నప్పటికీ దాడులు అడ్డుకోవడంలో భద్రతా దళాలు వైఫల్యం చెందారని చెప్పలేం. నిర్దిష్ట వ్యక్తి లేదా వ్యక్తులు, నిర్దిష్ట ప్రాంతంలో, నిర్దిష్ట రోజున దాడికి సిద్ధంగా ఉన్నాడని చెప్పినా ఆపలేని పక్షం లో వైఫల్యంగా గుర్తించాలి. కానీ, పహల్గాం విషయంలో శ్రీనగర్ పరిసరాలలో పర్యాటకులు బసచేసే హోటళ్లపై దాడి చేయవచ్చనే నిఘా సమాచారం వచ్చింది.అందుచేత భద్రతా దళాలు పర్యాటకులు ఉండే హోటళ్లలో దాడికి కొద్ది రోజుల ముందు సోదాలు జరిపారు. ఈ సందర్భంగా ఒక ప్రశ్నని ఓ సీనియర్ భద్రత అధికారి లేవనెత్తారు. ఒక దొంగను భారతదేశంలో పోలీసులు పట్టుకుని, అతని విచారణలో తాను మయన్మార్ లేదా థాయిలాండ్‌కు చెందినవాడినని చెప్పాడనుకుంటే, మనం ఆ రెండు దేశాలపైనే అన్ని నిందలు వేసి యుద్ధంలోకి దూకుతామా? అదేవిధంగా కశ్మీర్‌లో ఉగ్రవాదం నిర్మూలనకు అంతర్గత భద్రతలో వెల్లడవుతున్న వైఫల్యాలను సరిచేసుకునే ప్రయత్నాలను ముందుగా చేపట్టాలి. ఇప్పటికే అంతర్గత భద్రతా సమస్యలతో, ఆర్థిక సంక్షోభంతో చిక్కుకున్న పాకిస్తాన్ భారత్‌పై నేరుగా యుద్ధానికి దిగాలనుకొంటే ఆత్మహత్య సదృశ్యం కాగలదు. అటువంటి పరిస్థితులు ఏర్పడితే దీటుగా జవాబు చెప్పగల సామర్థ్యం మన సైనిక దళాలకు ఉన్నాయి. నేడు రక్షణ పరంగా ఒక విధంగా ఒంటరిగా ఉన్నామని గుర్తించాలి.

# వేధింపులే దర్యాప్తు సంస్థల పనా?

విధి నిర్వహణలో దర్యాప్తు సంస్థల పాత్ర తరచూ వివాదాస్పదమవుతోంది. బాధ్యతాయుతంగా దర్యాప్తు చేపట్టి, నేరాలకు ముకుతాడు వేయడంలో కీలకపాత్ర పోషించవలసిన దర్యాప్తు సంస్థలు అధికారంలో ఉన్నవారికి కొమ్ము కాస్తున్నాయని, పాలకుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నాయని తరచూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విపక్ష పార్టీలు ఈ రకమైన ఆరోపణలు చేయడాన్ని అర్థం చేసుకోవచ్చు కానీ, ప్రజాస్వామికవాదులు, న్యాయస్థానాలు సైతం దర్యాప్తు సంస్థల పనితీరుపై అనుమానాలు వ్యక్తం చేయడం గమనించవలసిన విషయం. ఒకప్పుడు కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ)పై మాత్రమే ఆరోపణలు ఉండేవి. కానీ, కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్ (ఐటి) వంటి సంస్థలకు కూడా ఈ మకిలి అంటింది. రాజకీయ ప్రత్యర్థులపై కక్ష సాధింపునకు ఈ రెండూ కేంద్రం చేతిలో పావులుగా మారాయంటూ విమర్శలు రావడం పరిపాటిగా మారింది.తాజాగా చత్తీస్‌గఢ్‌కు చెందిన ఓ కేసు విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వ్యవహార శైలిపై తీవ్రమైన వ్యాఖ్యలు చేసింది. 'మూడు చార్జిషీట్లు దాఖలయ్యాయి. మీరు నిందితుడిని కస్టడీలో ఉంచి శిక్షిస్తున్నారు. విచారణ ప్రక్రియనే శిక్షగా మార్చారు' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. సరైన ఆధారాలు సేకరించకుండా కొందరు వ్యక్తులపై అభియోగాలు మోపుతున్న తీరును విమర్శిస్తూ, ఎప్పుడూ ఇదే తీరంటూ ఈసడించింది. ఆమాటకొస్తే, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌ను న్యాయస్థానాలు తప్పుపట్టడం ఇదే మొదటిసారి కాదు. గత ఏడాది ఆగస్టులోనూ ఓ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇడిని తీవ్రస్థాయిలో మందలించింది. 'ఏ వ్యక్తి స్వేచ్ఛనూ హరించకూడదు. వ్యక్తి స్వేచ్ఛ అనేది ఒక నియమమే. దాన్ని కోల్పోవడమనేది మినహాయింపుగానే ఉండాలి. ఆ స్వేచ్ఛపై నియంత్రణ విధిస్తే అది చట్టబద్ధంగానే జరగాలి. బెయిలివ్వడానికి మనీలాండరింగ్ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం రెండు షరతులు ఉన్నాయి.అంతమాత్రాన వ్యక్తి స్వేచ్ఛను హరించడమే ప్రమాణమని ఆ నిబంధన ఎక్కడా చెప్పలేదు' అని చీవాట్లు పెట్టింది. వ్యక్తులను అరెస్టు చేయడానికి, రోజుల తరబడి కస్టడీలో ఉంచడానికి మనీలాండరింగ్ చట్టం ఇడికి ఒక ఆయుధంగా మారిందనేది సర్వత్రా వినిపిస్తున్న విమర్శ. నిందితులను జైలుకు పరిమితం చేసేందుకు ఈ చట్టం ఉపయోగపడుతోందన్నది పలువురి అభియోగం. ఈ చట్టం కింద నమోదైన కేసులు ఎక్కువ కాలం పెండింగులో ఉంటున్న మాట వాస్తవమేనంటూ ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరే స్వయంగా అంగీకరించడం చట్టం అమలులోని లొసుగులను బహిర్గతం చేస్తోంది. మామూలు నేరాల్లో ఎవరిపైనైనా కేసు నమోదు చేస్తే ఎఫ్ఐఆర్ దాఖలు చేసి, దాన్ని సదరు వ్యక్తికి అందజేయడం తప్పనిసరి. ఇడి కేసుల్లో ఇలా ఇసిఐఆర్‌ను విడుదల చేస్తారు. కానీ దాన్ని నిందితులకు తప్పనిసరిగా ఇవ్వాలన్న నిబంధన మనీలాండరింగ్ చట్టంలో లేదు. పైగా ఈ చట్టం కింద ఇడి అధికారులు ఎవరికైనా సమన్లు పంపి విచారించే అధికారం ఉంటుంది. తాను సాక్షినో, ముద్దాయినో సదరు వ్యక్తికి తెలియదు. ఇలా ఇడి అధికారులకు అపరిమితమైన అధికారాలు కట్టబెట్టిన మనీలాండరింగ్ చట్టంవల్ల నిందితులకు బెయిల్ దొరకడం దుర్లభమవుతోందనే విషయం ఇప్పటికే అనేక కేసులలో రుజువైంది కూడా.ఈ చట్టంపై వెల్లువెత్తుతున్న విమర్శలను, దాఖలవుతున్న పిటిషన్లను గమనించిన సర్వోన్నత న్యాయస్థానం 2022లో ఈ చట్టం కింద ఇడికి తాను స్వయంగా దాఖలు పరచిన అధికారాలను పునస్సమీక్షించేందుకు ముగ్గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనాన్ని ఏర్పాటు చేయడం తాజా పరిణామం. ఇరవైరెండేళ్ల క్రితం రూపొందిన ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ చట్టం (పిఎంఎల్ఎ)2005 జూలైనుంచి అమలులోకి వచ్చింది. అయినా తొలినాళ్లలో ఈ చట్టం అంత ప్రభావవంతంగా అమలు కాలేదు. పిఎంఎల్ఎ కింద తొలి చార్జిషీటు 2012 లో దాఖలైందంటే దర్యాప్తు సంస్థ పనితీరు ఎంత నత్తనడకగా ఉండేదో అర్థం అవుతుంది. అయితే, 2014లో కేంద్రంలో ఎన్‌డిఎ ప్రభుత్వం ఏర్పడ్డాక, ఇడి దూకుడు పెరిగింది.వరుస కేసుల నమోదుతో ఆర్థిక నేరగాళ్ల గుండెల్లో గుబులు పుట్టించింది.

# కోల్‌కతా పై చెన్నై విజయం









కోల్‌కతా : ఐపీఎల్ ప్లేఆఫ్స్ రేసు మరింత రసవత్తరంగా మారింది. మ్యాచ్ మ్యాచ్‌కు సమీకరణాలు మారుతూనే ఉన్నాయి. గెలిస్తే గానీ రేసులో నిలువలేని పరిస్థితుల్లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) సత్తాచాటడంలో విఫలమైంది. ఫలితంగా ప్లేఆఫ్స్ అవకాశాలను మరింత సంక్లిష్టం చేసుకుంది. సొంత ఇలాఖాలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్‌పై చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) 2 వికెట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఇప్పటికే రేసు నుంచి నిష్క్రమించిన సీఎస్‌కే వెళుతూ..వెళుతూ కోల్‌కతా అవకాశాలకు ఘోరంగా గండికొట్టింది. ఆడుతున్నది చెన్నై చెపాక్‌లోనా అన్నట్లు ఈడెన్ గార్డెన్స్ పసుపు రంగు జెర్సీలతో కొత్త రంగు పులుముకున్నది. లీగ్‌లో ఇప్పటి వరకు 12 మ్యాచ్‌లాడిన కేకేఆర్ ఐదింటిలో గెలిచి, ఆరింటిలో ఓడి ప్రస్తుతం 6వ స్థానంలో కొనసాగుతున్నది. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా..మిగతా జట్ల గెలుపు, ఓటములపై కేకేఆర్ ప్లేఆఫ్స్ అవకాశాలు ఆధారపడి ఉంటాయి. ఇక చెన్నై విషయానికొస్తే 2018 తర్వాత 180కి పైగా పరుగుల లక్ష్యాన్ని తొలిసారి ఛేదించిన చెన్నై%ౌ%ఈ సీజన్‌లో మూడో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ విషయానికొస్తే తొలుత నూర్ అహ్మద్(4/31) ధాటికి కోల్‌కతా 20 ఓవర్లలో 179/6 స్కోరు చేసింది. కెప్టెన్ రహానే(33 బంతుల్లో 48, 4ఫోర్లు, 2సిక్సులు), రస్సెల్(21 బంతుల్లో 38, 4ఫోర్లు, 3సిక్సులు), మనీశ్‌పాండే(36 నాటౌట్) రాణించారు. ఆ తర్వాత ఛేదనకు దిగిన చెన్నై 19.4 ఓవర్లలో 183/8 స్కోరు చేసింది. బ్రెవిస్(25 బంతుల్లో 52, 4ఫోర్లు, 4సిక్సులు) సుడిగాలి అర్ధసెంచరీతో చెలరేగగా, శివమ్ దూబే(45) విలువ చాటుకున్నాడు. వైభవ్ అరోరా(3/48)మూడు వికెట్లు తీయగా, రానా(2/43), వరుణ్(2/18) రెండేసి వికెట్లు ఖాతాలో వేసుకున్నారు.%నూర్ కమాల్ : టాస్ గెలిచిన కోల్‌కతా..బ్యాటింగ్ ఎంచుకుంది. సొంతగడ్డపై పడుతూ లేస్తూ సాగుతున్న కేకేఆర్‌కు మెరుగైన శుభారంభం దక్కలేదు. రెహ్మానుల్లా గుర్బాజ్(11) మరోమారు విఫలం కాగా, సునీల్ నరైన్(26), రహానే(48) ఇన్నింగ్స్‌ను నిలబెట్టారు. వీరిద్దరు కలిసి చెన్నై బౌలింగ్‌ను సమర్థంగా ఎదుర్కొంటూ బౌండరీలతో ఆకట్టుకున్నారు. అశ్విన్ వేసిన ఐదో ఓవర్‌లో నరైన్ రెండు ఫోర్లకు తోడు సిక్స్‌తో చెలరేగడంతో 14 పరుగులు వచ్చాయి. మరో ఎండ్‌లో కంబోజ్‌ను లక్ష్యంగా చేసుకుంటూ రహానే 6, 4 కొట్టడంతో పవర్‌ప్లే ముగిసే సరికి కేకేఆర్ 67/1 స్కోరు చేసింది. అయితే స్పిన్నర్ నూర్ అహ్మద్ రంగప్రవేశంతో సీన్ పూర్తిగా మారిపోయింది. ఇన్నింగ్స్ 8వ ఓవర్‌లో నూర్ అహ్మద్..నరైన్‌తో పాటు రఘువంశీ(1)ని ఔట్ చేసి కోల్‌కతాను కష్టాల్లోకి నెట్టాడు. ఇక్కణ్నుంచి కోల్‌కతా ఇన్నింగ్స్ నెమ్మదించింది. ఇదే అదునుగా రహానే కూడా ఔట్ కావడంతో కోల్‌కతాను మరింత దెబ్బతీసింది. రస్సెల్..తనదైన శైలిలో బ్యాటు ఝులిపించడంతో మళ్లీ గాడిలో పడింది. ఇక ఫర్వాలేదనుకుంటున్న తరుణంలో నూర్ అహ్మద్..రస్సెల్‌ను ఔట్ చేసి చెన్నై శిబిరంలో ఆనందం నింపాడు. భారీ షాట్లు ఆడుతాడనుకున్న రింకూసింగ్(9) కూడా నూర్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..మనీశ్ పాండే విలువైన ఇన్నింగ్స్‌తో కోల్‌కతాకు పోరాడే స్కోరు దక్కింది.బ్రెవిస్ ధనాధన్ : లక్ష్యఛేదనలో చెన్నై ఓపెనర్లు అయూశ్ మాత్రె(0), డెవాన్ కాన్వె(0) సున్నాలు చుట్టారు. దీంతో 25 పరుగులకే చెన్నై ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. అరంగేట్రం కుర్రాడు ఉర్విల్ పటేల్(11 బంతుల్లో 31, ఫోర్, 4సిక్సులు) ఉరుములా విరుచుకుపడ్డాడు. ఆడుతున్నది తొలి మ్యాచ్ అయినా వెరవకుండా కోల్‌కతా బౌలర్లను చితక్కొట్టాడు. భారీ షాట్ ఆడే క్రమంలో రానా బౌలింగ్‌లో మూడో వికెట్‌గా వెనుదిరిగాడు. అశ్విన్(8) ఇలా వచ్చి అలా వెళ్లాడు. దీంతో చెన్నై ఓటమి ఇక ఖాయమనుకుంటున్న తరుణంలో బ్రెవిస్ ధనాధాన్ ఇన్నింగ్స్‌తో దుమ్మురేపాడు. అరోరా వేసిన 11వ ఓవర్‌లో బ్రెవిస్ మూడు సిక్సులు, మూడు ఫోర్లతో 22 బంతుల్లోనే అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. దీంతో సమీకరణం మొత్తం మారిపోయింది. బ్రెవిస్ ఔటైనా..దూబే కీలక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఆఖర్లో కెప్టెన్ ధోనీ(17 నాటౌట్) ఫినిషర్ పాత్ర పోషించాడు.



సంక్షిప్త స్కోర్లు

కోల్‌కతా: 20 ఓవర్లలో 179/6(రహానే 48, రస్సెల్ 38, నూర్ అహ్మద్ 4/31, జడేజా 1/34),
చెన్నై: 19.4 ఓవర్లలో 183/8(బ్రెవిస్ 52, దూబే 45, అరోరా 3/48, వరుణ్ 2/18)

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | ఫ.తే | పా | ర.రే |
|---|---|---|---|---|---|---|
| గుజరాత్ | 11 | 8 | 3 | 0 | 16 | 0.79 |
| బెంగళూరు | 11 | 8 | 3 | 0 | 16 | 0.48 |
| పంజాబ్ | 11 | 7 | 3 | 1 | 15 | 0.37 |
| ముంబై | 12 | 7 | 5 | 0 | 14 | 1.15 |
| ఢిల్లీ | 11 | 6 | 4 | 1 | 13 | 0.36 |
| కోల్‌కతా | 12 | 5 | 6 | 1 | 11 | 0.19 |
| లక్నో | 11 | 5 | 6 | 0 | 10 | -0.46 |
| హైదరాబాద్ X | 11 | 3 | 7 | 1 | 7 | -1.19 |
| రాజస్థాన్ X | 12 | 3 | 9 | 0 | 6 | -0.71 |
| చెన్నై X | 12 | 3 | 9 | 0 | 6 | -0.99 |

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, ఫ.తే- ఫలితం తేలనిది పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

సత్యమేవ జయతే


# వేసవి దుక్కులతో ఎన్నో ప్రయోజనాలు

## చీడ పురుగులు, కలుపు నివారణ
## పంట వ్యర్థాలు సద్వినియోగం



వేసవిలో దుక్కి దున్నడాన్ని రైతులు వృథా ఖర్చుగా భావిస్తుంటారు. దీంతో యాసంగి పంటల కోతల తర్వాత మళ్లీ వర్షాకాలం వచ్చే వరకు నేలను దుక్కి చేయకుండా వదిలేస్తుంటారు. కానీ.. వేసవి దుక్కుల వల్ల ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని, కర్బన శాతం, నీటిని నిలుపుకొనే శక్తి పెరుగుతుందని నేరేడుచర్ల ఇన్‌చార్జి ఏఓ ప్రీతంకుమార్ సూచిస్తున్నారు.

**వేసవి దుక్కులు చేయకుంటే..**

వేసవి దుక్కులు దున్నకుంటే కలుపు మొక్కలు విపరీతంగా పెరిగి నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూసారం తగ్గడానికి కారణమవుతాయి. భూమిలోని లోతైన పొరల నుంచి కూడా తేమను తీసుకుంటూ, ఆవిరి రూపంలో బయటకు పంపుతాయి.

దీని వల్ల ముడి పోషకాల కొరత ఏర్పడి తర్వాత వేసే పంటలకు అత్యధిక మోతాదులో రసాయన ఎరువులు వాడాల్సి వస్తుంది. పంట కోత తర్వాత దుక్కి దున్నకుండా వదిలివేయడంతో వర్షాకాలం వచ్చిన తర్వాత భూమిని సిద్ధం చేసేందుకు ఆలస్యమవుతుంది. దీంతో పంటను సరైన సమయంలో విత్తుకోలేరు.

**వేసవి దుక్కులతో లాభాలివి..**

చీడపీడల నివారణ : వేసవి కాలంలో చీడ పురుగులు, తెగుళ్లను కలుగజేసే శిలీంధ్రాలు భూమిలో ఆశ్రయం పొందుతాయి. వేరుశనగ, చెరుకు, పండ్ల చెట్లను ఆశించే వేరు పురుగులు.. అపరాలు, పత్తి, కంది మొదలైన పంటలను ఆశించే పచ్చపురుగు, లద్దెపురుగు, బొంతపురుగు, దాసరి పురుగులు కోశస్థ దశలో భూమిలోనే ఉంటాయి.
తొలకరి వర్షాలు కురిసినపుడు రెక్క పురుగులు ప్యూపాల నుంచి బయటకు వచ్చి పంటలను ఆశించి నష్టపరుస్తాయి. వేసవిలో లోతు దుక్కులు చేయడం వల్ల నేలలో ఉన్న చీడపురుగుల కోశస్థ దశలు, గుడ్లు బయటపడి ఎండ వేడికి చనిపోతాయి.

**కలుపు నివారణ :** కలుపు మొక్కలు పంటకు ప్రత్యక్షంగా నష్టం కలిగించడంతోపాటు పరోక్షంగా చీడపీడలకు ఆశ్రయం ఇచ్చి, పంట నష్టానికి కారణమవుతాయి. వేసవి దుక్కులతో బహువార్షిక కలుపు మొక్కలైన తుంగ, గరిక, రెల్లదర్బ వంటివి నాశనమవుతాయి.

**నేలలో నీటి నిల్వ పెంపు :** వేసవి దుక్కులను వాలుకు అడ్డంగా చేసుకోవాలి. వాలు వెంట దున్నితే నేల కోతకు గురై సారవంతమైన మట్టి కొట్టుకుపోతుంది. వేసవి దుక్కులు చేసే ముందు పశువుల ఎరువు గానీ, కంపోస్టు గానీ, చెరువు మట్టి గానీ వెదజల్లితే భూమికి తేమను నిలుపుకొనే శక్తి పెరుగుతుంది.

**నేల గుల్లబారుతుంది :** వేసవి చేసినప్పుడు, ఆ తర్వాత తొలకరి వర్షాలకు దున్నినప్పుడు నేల గుల్లబారుతుంది. దాంతో మొక్కల వేర్లు బాగా విస్తరిస్తాయి. చేసే సూక్ష్మజీవులు వృద్ధి చెందడంతోపాటు వానపాముల సంతతి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది.

**పంట అవశేషాల సద్వినియోగం :** లోతు దుక్కి దున్నినప్పుడు పంట అవశేషాలు, కలుపు మొక్కలు, పంటల నుంచి రాలిపడిన ఆకులు నేలలో కలిసి సేంద్రియ ఎరువుగా మారుతాయి. దీంతో నేలలో సేంద్రియ కర్బన శాతం, పోషక పదార్థాలు పెరిగే అవకాశం ఉంటుంది.

# ఆస్టర్ పూలకు మంచి డిమాండ్.!





బొకేలు, ఫంక్షన్లలో డెకరేషన్ కోసం ఉపయోగిస్తున్న సువాసనలు వెదజల్లే పూలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఒకప్పుడు కేవలం లిల్లీ, గులాబీ పూలను మాత్రమే డెకరేషన్లో వాడేవారు. ప్రస్తుతం అందంతో పాటు సువాసనలు వెదజల్లుతూ అందరినీ ఆకట్టుకుంటున్న పూలు జాబితాలోకి ఆస్టర్ పూలు కూడా వచ్చి చేరాయి. మార్కెట్లో ప్రస్తుతం వీటికి మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఆరు బయట, పాలీ, గ్రీన్ హౌజ్ లు ఏర్పాటు చేసి సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. సాధారణంగా చల్లని వాతావరణంలో మాత్రమే పండే ఈ పంట తెలుగు రాష్ట్రాల్లో కూడా సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ మొక్క వేర్లు కూడా నేలపైనే ఉంటాయి. కాబట్టి.. నీటి ఎద్దడిని, అధిక వర్షాలను తట్టుకోలేదు. అయినప్పటికీ కొంతవరకు ఉష్ణోగ్రతను తట్టుకొని దిగుబడినిస్తుంది. ఈ పంట సాగు చేస్తున్న నేల ఎప్పటికీ తేమగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈ మొక్క రకం ఆధారంగా నాటిన 70-80 రోజులకే దిగుబడి మొదలవుతుంది.అధిక ఉష్ణోగ్రతను కొంత వరకు తట్టుకుంటుంది. నీటి సౌకర్యం ఉంటే వేసవిలో కూడా సాగు చేయవచ్చు. ఆస్టర్లో పింక్, ఊదా, తెలుపు రంగు రకాల్లో పూలు ఉన్నాయి. అధిక దిగుబడితో పాటు ఆకర్షణీయంగా కనిపించే ముద్ద, పలుచని రకాల పూలకు మంచి డిమాండ్ ఉంది. కాబట్టి మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా.. రైతు లాభాలు పొందవచ్చు. సారవంతమైన అన్ని రకాల నేలల్లో ఈ సాగు చేపట్టవచ్చు. ప్రధానంగా నీరు ఇంకే ఎర్ర గరప నేలలు సాగుకు అనువుగా ఉంటాయి. ఈ సాగు చేపట్టాలనుకుంటే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నారు పోసుకోవాలి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు దిగుబడి వస్తుంది. మొక్క నాణ్యతతో ఉండాలంటే నారు దశలోనే జాగ్రత్తలు వహించాలి. ఎకరా చేనులో సాగు చేయాలంటే దాదాపు 1-1.5 కిలోల విత్తనం సరిపోతుంది. మొక్కలు-వరుసల మధ్య 30 సెంటీమీటర్ల దూరం పాటించి విత్తుకోవాలి. ఈ సాగులో చీడల సమస్య కూడా పెద్దగా ఉండదు. ఈ పంట కాలం 4 నెలలు. దిగుబడి వస్తున్న కొద్దీ కోతలు చేపడుతుంటారు. ఒక పంటలో దాదాపు 10-15 కోతలు చేపట్టే అవకాశం ఉంటుంది. మేలైన సస్యరక్షణ చర్యలు చేపడితే దాదాపు ఎకరాకు 4-5 టన్నుల దిగుబడి సాధించవచ్చు.

# కాసుల పంట డ్రాగన్ ఫ్రూట్

## సాగు వివరాలు - ప్రభుత్వ ప్రోత్సాహం



కొత్త పంటలు సాగు చేస్తూ అధిక దిగుడులు సాధించడం కోసం తెలుగు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. మొదట్లో అధిక పెట్టుబడి అవుతున్నప్పటికీ రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతోన్న పంట ఇది. ఒక్కసారి నాటితే దాదాపు 15-20 ఏళ్లపాటు దిగుబడినివ్వడం, ఆశించిన దానికంటే ఎక్కువే ఆదాయం వస్తుండటంతో రైతులు సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ఉన్న పెద్ద సమస్యల్లా.. అధిక పెట్టుబడి. మొక్కలు, ఎరువులు, పోల్స్, ప్రధాన పొలం తయారీ, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు, డ్రిప్, కూలీ ఖర్చులన్నీ కలిపి ఎకరాకు దాదాపు రూ.6 లక్షలకు పైనే ఖర్చవుతుంది. ఈ ఫ్రూట్లో అధిక రోగనిరోధక శక్తి ఉండటం, ఔషధాల తయారీలో ఉపయోగించడంతో ప్రస్తుతం మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడింది. విదేశాల్లో పండించే ఈ పంటకు అనుకూలమైన నేలలు మన దేశంలో ఉండటం విశేషం. దీంతో పాటు విత్తిన ఏడాది లోపే దిగుబడి మొదలై ఎక్కువ రోజులు రైతు లాభపడవచ్చు. 20-30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, నేల %జూ౦% 5.5 నుంచి 7 వరకు ఉన్న నేలల్లో ఈ మొక్క బాగా పెరుగుతుంది.

**ఎకరాకు 4 టన్నుల దిగుబడి:**

రసాయన ఎరువులతో సేద్యం చేయడం కంటే, సేంద్రియ విధానంలో సాగు చేస్తే అధిక లాభాలు, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని అనుభవమున్న రైతులు అంటున్నారు. కేవలం మొదటి ఏడాది పెట్టుబడి పెడితే మళ్లీ మీకు పెద్దగా ఖర్చేమీ ఉండదు. ఈ మొక్కలు, పండ్లను జంతువులు తినవు. చీడపీడల బెడద తక్కువే. మార్కెట్లో ప్రస్తుతం కిలోకు ధర రూ.150-200 వరకు పలుకుతోంది. మేలైన సేద్యం చేపడితే ఒక్కసారి పంట కోసినప్పుడు ఎకరాకు 2-4- టన్నులకు పైనే దిగుబడి వస్తుంది. టన్నుకు దాదాపు రూ.1.5లక్షల పైనే ఆదాయం ఉంటుంది. నాటుకున్న రెండో సంవత్సరం నుంచి రూ.9 లక్షల నికర దిగుబడి తీసుకోవచ్చు.

**సాగు వివరాలు:**

ఇది తీగ మాదిరిగా పాకుతూ పెరుగుతుంది. కాబట్టి కొమ్మలు వాలిపోకుండా ఎకరాకు దాదాపు 500 సిమెంట్ పోల్సు 10ఐ7 ఫీట్ల దూరంతో నాటుకోవాలి. పోల్ పై ఓ రౌండ్ సిమెంట్ బిళ్లను అమర్చాలి. కొందరు రైతులు టైర్లను అమరుస్తున్నారు. దీని ద్వారా మొక్కకు వేడి ఎక్కువ తాకి, కాయ, కాండం కుళ్లే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో పోల్కు 4 మొక్కలు నాటుకోవాలి. అవి కిందికి వాలిపోకుండా.. తీగలు, ట్యూబ్లో గట్టిగా కట్టాలి.

**ప్రభుత్వ ప్రోత్సాహం:**

నీరు నిలువని సారవంతమైన అన్ని రకాల నేలలు, ప్రధానంగా ఇసుక నేలలు అనుకూలంగా ఉంటాయి. ఎంచుకున్న మొక్క రకాన్ని బట్టి ప్రతీ 15 రోజులకు ఒకసారి నీటిని అందించాలి. డ్రిప్ విధానం ద్వారా నీటిని అందిస్తే మొక్కలకు సమృద్ధిగా నీరు అంది, ఏకరీతిన పెరుగుతాయి. ఎకరం భూమిలో దాదాపు 1,800-2వేల వరకు మొక్కలు నాటుకోవాలి. ఒక చెట్టు దాదాపు 40-50 పండ్లనిస్తుంది. ఒక్కో పండు 400-500 గ్రాములు ఉంటుంది. సాధారణంగా రకాన్ని బట్టి, జూన్ నుండి డిసెంబర్ వరకు నెలకు ఒక పంట చొప్పున వస్తుంది. ఇందులో తెలుపు, ఎరుపు రకాలుంటాయి.

చాలా వరకు కొనుగోలుదారులు ఎరుపు రకాన్ని ఇష్టపడుతుంటారు. రుచికి తియ్యగా, అధిక ఔషధ గుణాలుండటంతో కొనుగోళ్లు ఎక్కువ జరుగుతున్నాయి.

కాబట్టి మీ నేల స్వభావం, మార్కెటింగ్ చూసుకున్న తర్వాతే సాగు మొదలుపెట్టండి. ప్రస్తుతం దీని సాగుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రైతుకు కొంత వరకు ఆసరా అవుతోంది. నర్సరీల నుంచి మొక్కలు తెప్పించడం, గుంతలు తీయించడం, డ్రిప్ సౌకర్యం కల్పించడం వంటివి ప్రభుత్వమే చేస్తుంది. సాగుకు అధిక ఖర్చులు ఉండటంతో అర ఎకరానికి మాత్రమే రాయితీ ఇస్తుంది.

# పెటునియా పూల సాగు.!





పెటునియా ఎండాకాలంలో మాత్రమే పూసే వార్షిక మొక్క. కొన్ని రకాల పెటునియాలు బహు వార్షిక మొక్కలు. ఇది సొలనేసియా కుటుంబంలో చెందిన మొక్క. పెటునియా పూలు గరాటు ఆకారంలో ఉంటాయి. సంకరణ పద్ధతి ద్వారా వివిధ రకాల పూలు తయారు చేస్తారు. పెటునియా మొక్కలు బోర్డర్ మొక్కగా, కుండీలలో పెంచటానికి, వేలాడే పూల కుండీలలో వివిధ రకాలుగా పెంచవచ్చును. ట్రంపెట్ ఆకారంలో ఉన్న పెటునియా పూలు ఎండాకాలంలో ఫ్లవర్ బెడ్‌లలో, కిటికీలలో అలంకరణకు పెట్టి కుండీలలో పెంచుకోవచ్చు.

**రకాలు :** ల్కెమ్ ల్కెట్, రోజ్ స్టార్, షుగర్ డాడీ, కార్పెట్ సిరీస్, వేవ్ బ్లూ, ఫాంటసీ, మొదలగు రకాలు వివిధ రంగులలో, ఆకృతులలో పూలు వస్తాయి.

**వాతావరణం :** పెటూనియా మొక్కలు సూర్యకాంతి చానా అవసరం, సుమారుగా 5-6 గంటలు సూర్యకాంతి పడితే ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. నీడ ప్రాంతంలో పెంచితే తక్కువుగా పూలు వస్తాయి.

**నేలలు :** మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు సాగుకు అనుకూలం, నేల ఉదజని సూచిక 6-7 ఉంటే మొక్క బాగా పెరుగుతుంది. ఉదజని సూచిక 7 కన్నా తక్కువుగా ఉంటే మొక్కలో ఇనుము లోపం తలెత్తుతుంది.

**ప్రవర్ధనము :** విత్తనం ద్వారా ప్రవర్ధనము : గ్రాండిఫ్లోర్ రకానికి చెందిన పెటూనియా మొక్కలను విత్తనం ద్వారా సాగుచేయవచ్చు. విత్తనం నాటడానికి ముందు నేలను బాగా దున్ను కోవాలి. దానికి కుళ్ళిన పశువుల ఎరువును కలుపుకొని నాటడానికి ఒక రోజు ముందు బాగా నీరు పెట్టాలి. 20-22% ఉష్ణోగ్రత వద్ద విత్తనం బాగా మొలకెత్తుతుంది. మొక్క వారం రోజుల వయసులో వేరు కుళ్ళ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లేత కాండం మొక్కల ద్వారా ప్రవర్ధనము : సుమారు 3 ఇంచెస్ పొడవుగల లేత కాండం మొక్కలు కాండం చివర కొన నుండి తీసుకోవాలి. సగం పొడవున వరకు ఆకులను తీసివేయాలి. ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న మట్టి మిశ్రమంలో నాటుకోవాలి.

**నాటడం :** ఎప్పుడు అయితే కొమ్మకు 3 - 4 వరుసల ఆకులు వస్తాయో అప్పుడు వాటిని తీసి కుండీలలో నాటుకోవాలి. నాటడానికి ముందు కుండీలోని మట్టి మిశ్రమాన్ని పూర్తిగా తడిచేయాలి లేదా వివిధ ప్రదేశాలలో అలంకారం కోసం బెడ్డింగ్స్‌గా, బోర్డర్స్‌గా, గుంపులుగా ఈ మొక్కలను నాటుకోవచ్చు. ఎరువులు నాటడానికి ముందు నేలలో కుళ్ళిన పశువుల ఎరువును వేసుకోవాలి. నాటిన తరువాత 450 గ్రా. 10-10-10 ఎరువును చదరపు మీటరు వైశాల్యంలో ఉన్న నేలకి వేయాలి.

**నీటియాజమాన్యం :** పెటునియా మొక్క కొంత వరకు ఎండను తట్టుకుంటుంది. కానీ నేల రకాన్ని బట్టి, నేలలోని తేమ శాతాన్ని బట్టి వారానికి ఒక్క సారి కానీ, రెండు సార్లు కానీ నీటిని ఇవ్వాలి.

**తలలు తుంచడం :** మొక్క 15 సెంటీ మీటరు పొడవు పెరిగిన తరువాత తలలు తుంచడం చేయాలి. పెటునియాలలో తలలు తీయడం వల్ల శాఖీదు పెరుగుదల తగ్గి, పక్క కొమ్మలు ఎక్కువుగా వచ్చి పూలు ఎక్కువుగా వస్తాయి. ఎండిపోయిన పూలను తుంచివేయడం వలన కూడా కొత్త పూలు ఎక్కువుగా వచ్చే అవకాశం ఉంది.

**ప్రూనింగ్ :** ఎండాకాలం బాగా ముదిరిన తరువాత పెటునియా మొక్క కాండం బాగా పెరిగి వాటి చివరన పూలు వస్తాయి. ఇలాంటి సందర్భం లో కాండను ప్రూనింగ్ చేయడం ద్వారా ఎ క్కువుగా పక్క కొమ్మలు వచ్చి ఎక్కువ పూలు పూస్తాయి.